18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 18 మార్చి 2025 | పేజీలు 14

ప్రశాంతంగా ప్రారంభమైన
పదవ తరగతి పరీక్షలు..

638 మంది విద్యార్థులు గైర్హాజరు...

పొట్టి బెంచీలపై పరీక్షలు రాసేందుకు ఇబ్బందులు...

అక్కడక్కడ చోటుచేసుకున్న లోటుపాట్లు...

పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్

పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యే. రెగ్యులర్ మొత్తం విద్యార్థులు 30,906, ప్రైవేట్ 263 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా రెగ్యులర్ 30,305 మంది, ప్రైవేట్ 226 మంది హాజరయ్యారు. రెగ్యులర్ ప్రైవేట్ కలిపి మొత్తం 638 మంది గైర్హాజరు అయినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. 135 మంది సూపరింటెండెంట్ లు, 30 మంది సెట్టింగ్ స్క్వాడ్లు, 7ఫ్లయింగ్ స్క్వాడ్లు పరీక్షలను పర్యవేక్షించారు. అక్కడక్కడ అడపాదడపా లోటుపాట్లు చోటుచేసుకున్నాయి. కొన్నిచోట్ల పొట్టి బెంచీలలో పరీక్షలు రాసేందుకు విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. ఈ సమస్యలను పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు.

ఓపెన్ స్కూల్ పదో తరగతి పరీక్షలు

మొత్తం ఐదు సెంటర్లలో జరిగిన పరీక్షలకు ఏడు మంది విద్యార్థులకు గాను ఐదు మంది హాజరు కావడంతో ఇద్దరు గైరహాజరయ్యారు. ఈ పరీక్షలకు మూడు ప్లేయింగ్, ఐదు సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించారు.

ప్రభుత్వ భూముల్లో ప్లాట్లు వేసి విక్రయాలు

- మిగులు భూములు మింగేస్తున్నారు..!
- గుత్తి చుట్టు పక్కల విలువైన భూములు ఆక్రమణ
- కొందరు వీఆర్వో లు కీలక పాత్ర

ప్రభుత్వ భూముల్లో.. పాగా!!

కోట్లు విలువైన భూములు అన్యాక్రాంతం

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిం చాల్సిన రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడి రెవిన్యూ రికార్డులను రహస్యంగా భూ అక్రమార్కులకు అందిస్తూ వారికి పూర్తి సహకారం అందిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత వైకాపా ప్రభుత్వం మునిసిపల్ స్థలంతో పాటు గ్రామాల్లో విలువైన భూములు కొందరు వీఆర్వోల సహకారంతో అప్పటి తహశీల్దార్ అండతో మండలంలోని కొత్తపేట రెవెన్యూలోని 431,520, 457 కరిడికొండ రెవిన్యూ 199 సర్వే గుత్తి రెవెన్యూ 644 సర్వే నెంబర్‌తో పాటు మండలంలో కోట్లు విలువైన భూములకు పాత డాక్యుమెంట్లు సృష్టించేందుకు అప్పటి తహశీల్దార్ సుమారు రూ.లక్షల్లో మామూలు తీసుకొని రికార్డులు నమోదు చేసినట్లు సమాచారం.

భూముల ధరలకు రెక్కలు రావడంతో భూ బకాసురులు అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ప్రభుత్వ భూముల్లో జాగ కనిపిస్తే చాలు పాగ వేస్తూ రూ. కోట్లు విలువైన ప్రభుత్వ భూమలను ఆక్రమించుకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఏండ్ల తరబడి మిగుల్లో ఉన్న విలువైన భూములకు పాత డాక్యుమెంట్లు సృష్టించి భూములను మింగేస్తున్నారు. మండలంలోని కొత్తపేట గుత్తి, చేట్నేపల్లి, రెవెన్యూ లచ్చానిపల్లి రోడ్డు ఇరువైపుల గల ప్రభుత్వ భూముల్లో భారీగా భూ ఆక్రమణలకు కొందరు వీఆర్వోల సహ కారంతో రెవెన్యూ అధికారి అండదండలతో కొందరు అక్రమార్కులు సొమ్ము చేసు కుంటున్నట్లు సమాచారం.

గుత్తి, మేజర్ న్యూస్

04

భూ పుత్రుల ప్రగతి చక్రాలు...
రైతు రథాలు..

రైతు రథం పునరుద్ధరణకు ప్రభుత్వ విప్ కాలవ విజ్ఞప్తి.

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి: రైతు అవసరాలకు అనుగుణంగా మండలానికి 50 రైతు రథాలు (ట్రాక్టర్స్) మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు విన్నవించారు. రాష్ట్ర అసెంబ్లీలో సోమవారం రైతు సమస్యలపై ఆయన మాట్లాడుతూ... 2014-19 టిడిపి పాలనలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు అధిక ప్రాధ్యాన్యత ఇచ్చామన్నారు. రైతుల సౌకర్యార్థం 113 పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. తరువాతి వైకాపా ప్రభుత్వం వాటిని పక్కనపెట్టి రైతాంగానికి తీరని ద్రోహం చేసిందని విమర్శించారు. మైక్రో ఇరిగేషన్ కింద డ్రిప్, స్ప్రింక్లర్లపై కేంద్రం సబ్సిడీ రూపంలో ఇచ్చిన నిధులు కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. దీనివల్ల తక్కువ వర్షపాతమున్న

మిగతా 2లో

నేడు ప్రజా గరుడ సేవ

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి (నేడు) స్వామి వారు ప్రజా గరుడ సేవ ఉత్సవంలో తిరు వీధుల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఉదయం తిరువీధుల్లో మంటపోత్సవం నిర్వహిస్తారు. రాత్రి ప్రత్యేక పూలతో విశేషంగా స్వామివారిని అలంకరణ చేసి ప్రజా గరుడ సేవ ఉత్సవం పై స్వామివారు దర్శనం కల్పించనున్నారు. ఈ కార్యక్రమానికి పట్టణానికి చెందిన దివంగత కరణం లక్ష్మీపతిరావు, వానవోలు ఉభయదారులుగా వ్యవహరిస్తారు. ప్రజా గరుడ సేవలో ఉత్సవానికి కదిరి పట్టణ ప్రజలే కాకుండా జి ల్లా కర్ణాటక రాష్ట్రం తో పాటు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకో నున్నారు.

సూర్య కథనానికి
విచారణకు ఆదేశించిన జిల్లా ఎస్పీ..

హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఓ హెడ్ కానిస్టేబుల్ చేస్తున్న నిర్వాకం పై బాధితులు తెలిపిన పలు ఆరోపణల పై మనీ రాసింది రాజ్యాంగం... అనే కథనానికి శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న స్పందించి వెంటనే హిందూపురం డి.ఎస్.పి మహేష్ కి విచారణకు ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఫిర్యాదు దారులైన సామాన్య బాధితులకు తీవ్ర అన్యాయం చేస్తూ ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న అతని వ్యవహార శైలి పై పలువురు ఆరోపించడం పై సూర్య ప్రత్యేక కథనం ప్రచురించడం జరిగింది. ఏదేమైనప్పటికీ సూర్య ప్రత్యేక కథనం ద్వారా నిజ నిజాలు పోలీసు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి ఆరోపణలు నిజమైతే హెడ్ కానిస్టేబుల్ పై శాఖ పరమైన చర్యలు తీసుకుని ఒక నిజాయితీ గల హెడ్ కానిస్టేబుల్ ను నియమించి నిజమైన బాధితులకు న్యాయం చేసే విధంగా జిల్లా ఎస్పీ

సూర్య
16 Mar 2025 - Page 1
ఓ.పి. విభాగము
మనీ రాసిందే రాజ్యాంగం..?
ఓ హెడ్ కానిస్టేబుల్ చేసేపనులు..?

రత్న ప్రత్యేక చోరువ చూపాల్సిన అవసరం ఉందని బాధితులు కోరుకుంటున్నారు..

డిఎస్పి మహేష్ సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ.. మనీ రాసిందే రాజ్యాంగం.... అనే సూర్య ప్రత్యేక కథనానికి జిల్లా ఎస్పీ ఇప్పటికే విచారణకు ఆదేశించారు. ఆరోపణ నిజమైతే ఆయనపై వెంటనే చర్యలు తీసుకోమని ఎస్పీ తెలియజేశారని తెలిపారు. అదేవిధంగా బాధితులకు అన్యాయం చేసే విధంగా ఎవరు వ్యవహరించిన చర్యలు

మిగతా 2లో

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో
శక్తి టీం ఏర్పాటు

మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలపై శక్తి టీం ప్రత్యేక నిఘా : ఎస్పీ రత్న

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఎస్పీ రత్న ఆధ్వర్యంలో శక్తి టీంను ఏర్పాటు చేశారు. శక్తి లోగోను ఆవిష్కరించిన ఎస్పీ 27 శక్తి బైక్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ రత్న స్వయంగా శక్తి బైక్ నడిపి ఉత్సాహపరిచారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ శక్తి టీం సభ్యులు ఉదయం సాయంత్రం వేళల్లో ప్రధాన కూడళ్లు, హోటల్లు బస్టాండ్లు, ఇతర రద్దీగా ఉన్న ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండి మహిళలు, చిన్నారుల పట్ల జరిగే నేరాలపై ప్రత్యేక నిఘా ఉంచుతారన్నారు.

మిగతా 2లో

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో శక్తి టీం ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

ఈవ్‌టీజింగ్ ను అరికట్టడంలో కృషి చేస్తారన్నారు. 24 గంటలు అందుబాటులో ఉండేలా ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఎక్కడ నుంచైనా శక్తి యాప్ ద్వారా సమస్యను తెలియజేయవచ్చని సూచించారు. శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల విపత్కర పరిస్థితులలో శక్తి టీం సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకొని మహిళలను రక్షిస్తుందన్నారు.

సూర్య కథనానికి విచారణకు ఆదేశించిన జిల్లా ఎస్పీ..

మొదటి పేజీ తరువాయి

తీసుకుంటాం ! ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పోలీస్ శాఖ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం. అందులో భాగంగానే హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోడ్డు ప్రమాదాలు, ఘర్షణలో గాయపడిన బాధితులకు న్యాయం చేసే విధంగా హెడ్ కానిస్టేబుల్ ను అందుబాటులో ఉంచి నేరుగా బాధితుల ద్వారా ఫిర్యాదులు స్వీకరించి బాధితులకు న్యాయం చేసే విధంగా ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా పారదర్శకంగా హిందూపురం పోలీస్ వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు..

బంగారు ఆభరణలు చోరీ

గుత్తి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ మహిళకు సంబంధించిన 10తులాల బంగారు నగలు సోమవారం చోరీకి గురైనట్లు బాదితులు పోలీసులుకు ఫిర్యాదు చేశారు. పట్టణానికి చెందిన మధుమేహన్, శ్రావణి దంపతులు యాడికి మండలంలో జరిగిన చెన్నకేశవు తిరుణాలకు వేళ్లి తిరిగి బస్సులో గుత్తి చేరుకున్నారు. ఇంటికి పోయి తమ బ్యాగులో నగలను చూసుకొగా బంగారు నగలు.లేకపోవడంతో నగలు చోరీ గురైనట్లు తేలుసుకున్న దంపతులు పోలీసులను అశ్రయించగా పోలీసులు బస్టాండ్ లో సిసి పూటేజ్ పరిశీలించారు. అనంతరం చోరీ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు.

ఏవో పై చర్యలు తీసుకోవాలి

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ లో గుంతకల్లు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో ఏవో గా పని చేస్తున్న రాంప్రసాద్ హాస్పిటల్లో పనిచేస్తున్న మహిళా సిబ్బంది పట్ల లైంగిక వేధింపులు వికృతి చేష్టలు అవినీతి అక్రమాల మీద ప్రభుత్వం రెండుసార్లు విచారణ జరిపిన ఇప్పటివరకు చర్యలు చేపట్టలేదని వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, కమిటీ సభ్యులు రామాంజనేయులు, దావీద్, ఎర్రి స్వామి, లింగమయ్య, మాబు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి కాలువపల్లి లో పెద్దమ్మ తల్లి ఊరిదేవర

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలో మంగళవారం, బుధవారం రెండు రోజులు శ్రీ పెద్దమ్మ తల్లి ఊరి దేవర ఘనంగా నిర్వహిస్తామని గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తెలిపారు. స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం పాల్గుణ మాసం శుద్ధ చవితి మంగళవారం రాత్రి 11:45 నిమిషాలకు స్వాతి విశాఖ నక్షత్ర యుక్త శుభ దినమున కాలువపల్లి గ్రామం లో శ్రీ పెద్దమ్మ తల్లి గ్రామ దేవత జాతర ఘనంగా నిర్వహించెదరని కావున ఊరి దేవరకు భక్తులందరూ వచ్చి తల్లి ఆశీర్వాదాలు తీసుకోవాలని, అలాగే బుధవారం జాతర జరుగుతుందని గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామంలో ఊరు దేవర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

గిరిజన తండాలో తాగునీటి ఇబ్బందులు తొలగించండి

- మాజీ ఎంపిటిసి కాలే నాయక్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని షేక్షానిపల్లి తాండ, రాచర్ల తాండ, రాచర్ల గ్రామాల్లో గిరిజనులు తీవ్రమైన తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తాగునీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని మాజీ ఎంపీటీసీ కాలే నాయక్ తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషాను కోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా మాజీ ఎంపీటీసీ కాలే నాయక్ సంబంధిత అర్జీని తహసిల్దార్ ఎస్ మహబూబ్బాషాకు సమర్పించారు. గత ఎనిమిది నెలల కాలంగా తండాల్లో తీవ్రమైన తాగునీటి ఎద్దడి నెలకొందని మాజీ ఎంపీటీసీ వాపోయారు. పీఏబీఆర్ నుంచి సక్రమంగా నీరు సరఫరా కావడం లేదని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. రాచర్లలో ఉన్న ఒక్క బోరు ఎండిపోయిందని, అక్కడి నుంచే వచ్చే అరకొర ఉప్పు నీటితో కాలం వెలగదీస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ గ్రామాల్లో ఎక్కడ తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ

చేశారని, స్థానిక ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తమకు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తండాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా లేకుంటే గిరిజనులు పరిస్థితి ఏమిటని, అక్కడ చాలీచాలని ఉప్పు నీటితో విష జ్వరాలు తెచ్చుకునే పరిస్థితి నెలకొందని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తక్షణమే తాగునీటి ఎద్దడిని పరిష్కరించాలని మాజీ ఎంపీటీసీ కాలే నాయక్ తహసిల్దార్ ను కోరారు. ఆయన స్పందించి తాగునీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు.

విద్యార్థులకు తృటిలో తప్పిన ప్రమాదం

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామనికి చెందిన విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయడానికి బెలుగుప్పకు వస్తుండగా అంకంపల్లి గ్రామం వద్ద ఆర్టీసీ బస్సును తప్పించబోయి ఆటో ప్రక్కకు వాలిందని, విద్యార్థులకు స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డారని తెలిపారు. అనంతరం పరీక్షలకు హాజరయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ శివ ఆటో వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఆటోలను నెమ్మదిగా నడపాలని పరిమితికి మించి విద్యార్థులను ఆటోలోకి ఎక్కించుకోకూడదని ట్రైనీ డిఎస్పి అశ్రఫ్ అలీ, ఎస్సై శివ ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష సమయంలో ఇబ్బంది పడకుండా పరీక్షా కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులకు విన్నవించుకున్నారు.

అన్నదానం మహా గొప్ప కార్యక్రమం

పుట్లూరు, మేజర్ న్యూస్ : పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 74 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్ .ఓబులేసు,యంవి సుబ్బయ్య, టి.ఆంజనేయ,బిజేపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డే ప్రజలు ఉపయోగించుకోవాలి

హిందూపురం మేజర్ న్యూస్: ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక ఎంఎల్ఏ వారి కార్యాలయం నందు బుధవారం అనగా 19.03.2025 న ఉదయం 10:00 గంటలకు గ్రీవెన్స్ డే లో ప్రజలు పాల్గొని వినతులు అందించాల్సిందిగా

మున్సిపల్ చైర్పర్సన్ డి.ఈ.రమేష్ కుమార్ ,మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యల గురించి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయడమైనదని ఇందులో ప్రజలు అనేక సమస్యలను, వినతులు అందించాలని త్రాగునీరు, మురికి కాలువలు, రోడ్లు అనేక ఇతర సమస్యలను అర్జీల ద్వారా అందిస్తే వాటిని ప్రాధాన్యపరకంగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యమంలో మునిసిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్ ప్రజా ప్రతినిధులు మునిసిపల్ అధికారులు పాల్గొననున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకొనవలేనని తెలపడం జరిగింది.

భూ పుత్రుల ప్రగతి చక్రాలు...

రైతు రథాలు..

మొదటి పేజీ తరువాయి

రాయలసీమ ప్రాంత రైతులు ఎక్కువ నష్టపోయారని వివరించారు. పండ్ల తోటల సాగుపై ఎక్కువ ఆధారపడ్డ సీమ రైతులు సాగునీటి కొరత వల్ల డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవసారం చేస్తూ వస్తూన్నారన్నారు. అనంతపురం జిల్లా ప్రజానీకం ఇబ్బందులు గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు 10 ఎకరాలున్నా సరే నిబంధనలు సడలిస్తూ సామాజిక ఫించన్ మంజూరు చేయించారని హర్షం వ్యక్తం చేశారు. సీమ అనావృష్టి పరిస్థితులను గుర్తించి పది ఎకరాల మెట్ట కంటే ఎక్కువున్న రైతులకు కూడా నిబంధనలు సడలించి 90శాతం డ్రిప్ అమలు చేయాలని సంబంధిత మంత్రికి కాలవ విజ్ఞప్తి చేశారు.

రైతు రథం పునరుద్ధరణ..

కూటమి ప్రభుత్వం అధికారంలో రావడం, రైతు బాంధవుడిగా పేరుపొందిన చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావడంతో పాత పథకాలు పునరుద్ధరింప బడతాయనే విశ్వాసం రైతుల్లో నెలకొందన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, యాంత్రికరణను ముఖ్యమంత్రి ఎంతగానో ప్రోత్సాహిస్తూ వస్తున్నారన్నారు. ముఖ్యంగా 2014- 19 టిడిపి పాలనలో "రైతు రథం" పథకం ద్వారా సబ్సిడీ పై ట్రాక్టర్లు పంపిణీ చేశామన్నారు. తిరిగి ఈ పథకాన్ని పునరుద్ధరించి వచ్చే వార్షిక సంవత్సరం నుండి మండలానికి కనీసం 50 ట్రాక్టర్లు మంజూరు చేయాలని కోరారు.

కోర్టులో పెండింగ్

ఉన్న ఇళ్ల స్థలాలను కూల్చడం అన్యాయం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :

ఏలాంటి సర్వే చేయకుండా, ఇళ్లస్థలాల పై సివిల్ కోర్టులో వాజ్యం కొనసాగుతుండగానే... హైకోర్టు, సుప్రీంకోర్టు ఉత్తర్వులు పూర్తిగా చదవకుండానే ... 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లను రెవెన్యూ , పోలీస్ అధికారులు జెసిబి లతో కూల్చి వేయడం అన్యాయమని, కేవలం రాజకీయ ఒత్తిళ్లతోనే ఇళ్లను కూల్చి వేసినట్లు స్పష్టంగా తెలుస్తోందని రిటైర్డ్ జడ్జ్ కిష్టప్ప, పి ఆర్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్ శ్రీరాములు విమర్శించారు. సోమవారం వారు అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీలో అధికారుల ఇల్లు కూల్చివేత తో ఇల్లు కోల్పోయిన బాధితులతో కలిసి జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రిటైర్డ్ జడ్జి కిష్టప్ప, పిఆర్ఎస్ శ్రీరాములు మాట్లాడుతూ అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీ సర్వే నెంబర్ 106-1 లో ని 68 సెంట్ల భూమిలో 40 సంవత్సరాలుగా ఇళ్ళు కట్టుకొని నివాసం ఉంటున్న స్థలం మాదని శ్రావణ్ కుమార్ అనే వ్యక్తి హైకోర్టు, సుప్రీంకోర్టు ద్వారా ఉత్తర్వులు తీసుకొచ్చి రెవెన్యూ, పోలీసు అధికారులు సహకారంతో ఇళ్లను కూల్చివేయడం అన్యాయం అన్నారు. కోర్టు తీర్పులో ఏముంది, అసలు స్థలం పూర్తి సర్వే చేయకుండా, ఎక్కడ ఉంది అని నిర్ధారణ చేయకుండా, ఈ స్థలం సంబంధించి సివిల్ కోర్టులో కేసు జరుగుతుండగానే రెవిన్యూ ,పోలీస్ అధికారులు రాజకీయ ఒత్తిళ్లతో పేదల ఇళ్లను కూల్చి వేసి నిలువ నీడ లేకుండా, పేదలను రోడ్డుపైకి నెట్టారని విమర్శించారు.

ఇళ్లు కూల్చివేతతో నిరాశ్రయులైన బాధితులకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతామని వారు తెలిపారు. ఇళ్లు కూల్చివేత స్థలానికి వెళ్లిన రిటైర్డ్ జడ్జి కిష్టప్ప పై దురుసుగా ప్రవర్తించిన రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లపై చర్యలు తీసుకోవాలని కూడా కలెక్టర్ కు వారు విజ్ఞప్తి చేశారు.

ఆరువేల క్యూసెక్కుల సామర్థ్యంతో...

హంద్రీనీవా కాలువ వెడల్పు చేయాలి

కాలువ వెడల్పు పనులతో పాటు పంట కాలువలు ఏర్పాటు చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాంభూపాల్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : హంద్రీనీవా సుజల స్రవంతి కాలువను 6 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు పనులు చేపట్టాలని, పంట కాలువలు తవ్వి ఆయుకట్టుకు కృష్ణా జలాలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాంభూపాల్ డిమాండ్ చేశారు. సోమవారం ఉరవకొండ ప్రాంతంలోని ఇంద్రావతి, ముష్టూరు గ్రామాల్లో జరుగుతున్న కాలువ పనులను రైతు సంఘం నాయకులు రంగారెడ్డి, మధుసూదన్, వెంకటేష్, శ్రీనివాసులు, రామాంజనేయులు, మురళి తో కలిసి పరిశీలించారు. హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను ప్రారంభించడానికి సిపిఎం స్వాగతిస్తుందని రాంభూపాల్ తెలిపారు. అయితే ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం చెప్పిన పదివేల క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయకుండా, పాత డిజైన్ 3,850 క్యూసెక్కుల కంటే కుదించడం రైతులకు శాపంగా మారుతుందన్నారు. రైతులు కోరుతోంది ఒకటైతే, ప్రభుత్వం మరొకటి చేస్తోందన్నారు. హంద్రీనీవాను వెడల్పు చేయకుండా అత్యంత వెనుకబడిన అనంతపురం, సత్య సాయి జిల్లాలను ఏ విధంగా అభివృద్ధి చేస్తారని ఆయన పాలకులను ప్రశ్నించారు. సీమ అభివృద్ధికి సాగునీటి వనరుల అభివృద్ధే కీలకమన్నారు. కృష్ణా జలాల కోసం అనేక పోరాటాల ఫలితంగా హంద్రీనీవా నుంచి కృష్ణా జిల్లాలు 2012 నుంచి జీడిపల్లికి వస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం వస్తున్న 40 టిఎంసిలు కాకుండా అదనంగా నీరు ఇస్తామని ఎన్నికల ముందు ప్రధాన రాజకీయ పార్టీలు హామీలు ఇచ్చినట్లు చెప్పారు. మూడు, నాలుగేళ్లకు ఒకసారి వచ్చే వరదల నీరు రాయలసీమ భూములకు ఇవ్వాలంటే కాలువ వెడల్పు పనులు తప్ప మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి అక్రమంగా తరలిస్తున్నారని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నాయని, ఈ స్థితిలో కాలువ వెడల్పు చేయకపోతే ఇప్పుడు వస్తున్న నీటికి కూడా భవిష్యత్తులో ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నట్లు తెలిపారు. హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీలు పూర్తిచేసి ఆయకట్టులు స్థిరీకరించాలని, ఆర్థిక శాఖ మంత్రి స్పందించి ముఖ్యమంత్రితో సానుకూల నిర్ణయం ప్రకటింప చేయాలని వి రాంభూపాల్ కోరుతున్నట్లు తెలిపారు.

శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి రూ.50, 116/ అందజేసిన

ముదిగుబ్బ నారాయణ దంపతులు

కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రం లోని ప్రసిద్ధిగాంచిన జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయంలో, నూతన రథ నిర్మాణానికి కూ డేరు గ్రామానికి చెందిన ముది గుబ్బ నారాయణ దంపతులు, ఆలయ అర్చకులు మహేష్ స్వామికి 50, 116 /- నగదును సోమవారం అందజేశారు, ఈ సందర్భంగా ముదిగుబ్బ నారాయణ మాట్లాడుతూ... కూడేరు గ్రామంలో వెలిసిన శ్రీ సంగమేశ్వర స్వామి పై వున్నా అపారమైన నమ్మకం భక్తి విశ్వాసాలతో, నా వంతు అభివృద్ధికి నా సహాయ సహకారాలు అందించా లననే ఉద్దేశంతో ఉడుత భక్తిగా కొంత నగదును స్వామివారికి అందిస్తున్నట్లు తెలిపారు, ఇంకా భక్తులు ఆలయ అభి వృద్ధికి సహాయ సహకారాలు అందిం చాలని కోరారు, అనంతరం ఆలయ పూజారి మహేష్ స్వామి దాతలకు వారి పేరు మీద అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించి, శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మహేష్ స్వామి, అంకే సంగప్ప,అంకే రమేష్, సజ్జల సుధాకర్ నాయుడు, ఆమి ధాల రాము గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జేఎన్టీయూలో ఎంటెక్, ఎంసీఏ విద్యార్థులకు శిక్షణ తరగతులు...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఎంటెక్, ఎంసీఏ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు నాలుగు రోజులు అప్టిట్యూడ్ రీసనింగ్ మీద శిక్షణ ఇచ్చారు. ముఖ్యముగా ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం వలన ఉద్యోగ అవకాశాలలో ఉత్తీర్ణులు కావడానికి ఉపయోగపడుతుందని, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి సూచన మేరకు రెగ్యులర్ తరగతులు జరిగే రోజులు కాకుండా శనివారం ఆదివారాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంటే మార్చి 08, 09, 15, 16 తేదిలలో ఈ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం లో 100 మంది విద్యార్థులకు పైగా హాజరు అయినారు. చివరి రోజున ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సంవత్సరం ముందు నుంచే ఉద్యోగ అవకాశాల కోసం కావలసిన స్కిల్స్ ను పెంపొందించు కోవాలని వివరించారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం ని ప్రాంగణ నియామకాల అధికారి డాక్టర్ జే. శ్రీనివాసులు నిర్వహించారు.

ప్రశాంతంగా పదవ తరగతి తెలుగు పరీక్ష

మండల విద్యాధికారి మహమ్మద్ గౌస్

కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాధికారి మహమ్మద్ గౌస్ తెలిపారు, మొత్తం 200 మంది విద్యార్థులకు గాను 198 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు, కేజీ విపి పాఠశాలలో 85 మంది విద్యార్థులకు గాను 85 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు, మొదటిరోజు తెలుగు పరీక్ష చాలా ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు, పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల ఎలాంటి మాస్ కాపింగ్ పాల్పడానికి వీలు లేదని తెలిపారు.

మొదలైన పదవ తరగతి పరీక్షలు

మొదటి రోజే 13మంది విద్యార్థులు గైర్హాజరు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : సోమవారం పదవ తరగతి పరీక్షలు మొదలయ్యా యని మొదటి రోజే 13మంది విద్యార్థులు గైరాజరయ్యారని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, రెండు పరీక్ష కేంద్రాలలో 422మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 409 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగిందని, 13 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని ఎంఈఓ తెలిపారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆవులన్న గ్రామంలో గ్రామ సర్పంచ్, టిడిపి నాయకులు రామ్మోహన్ చౌదరి ఆదివారం రాత్రి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక ముస్లిం మసీద్ నందు సర్పంచ్ రామ్మోహన్ ముస్లిం సోదరులతో కలిసి ముందుగా మసీదులో ప్రార్థనలు నిర్వహించి అనంతరం ముస్లిం సోదరులందరికీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షల కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్పై గురు ప్రసాద్ రెడ్డి

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పరీక్షల కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించారు. మండల కేంద్రంలో మూడు సెంటర్లో ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు పోలీసులు నిర్వహించారు. సోమవారం జరిగిన పరీక్షకు మొత్తం 531 విద్యార్థులు ఉండగా , అందులో 15 మంది మాత్రమే గైరాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామ్మోహన్, పోలీసులు రంగారెడ్డి, రామాంజనేయులు, ఉన్నత పాఠశాల సిబ్బంది నాగరాజు పాల్గొన్నారు.

ప్రజల భద్రతకు భరోసా విజిబుల్ పోలీసింగ్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో పోలీసులు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా జిల్లాలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాహనాలు తనిఖీ చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, నంబర్ లేని వాహనాల కోసం తనిఖీలు చేపట్టారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

శ్రీ నెట్టికంటి సన్నిధిలో ఈ టెండర్, సీల్డ్ టెండర్ బహిరంగ వేలం

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామం శ్రీ నెట్టిగంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు భక్తులు శ్రీ స్వామి వారికి సమర్పించు తలనీలాలు తేది 01.04. 2025 నుండి 31.03.2026 వరకు ప్రోగు చేసుకొనుటకు గాను సోమవారం నిర్వహించిన ఈ టెండర్, సీల్డ్ టెండర్ బహిరంగ వేలముగా ను ప్రకాశం జిల్లా చీమకుర్తికి చెందిన యాదగిరి రూ.1,02,06,000లు, మరియు దేవస్థానం వద్ద నిద్రించే భక్తాదులకు అవసరమగు చాపలు, బెడ్ షీట్లు అద్దె ప్రాతిపదికన ఒక సంవత్సరం కాలము నకు సప్లై చేయు లైసెన్స్ హక్కునకు కసాపురం గ్రామానికి చెందిన డీ. పాపిరెడ్డి రూ.5,22,000లు బహిరంగ వేలం నందు హెచ్చు పాట మొత్తముగా పాడుకున్నారని కార్యనిర్వహణాధికారి తెలిపారు.

సజావుగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు

30 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా సోమవారం జరిగిన తెలుగు పరీక్ష సజావుగా జరిగింది. పబ్లిక్ పరీక్షలకు ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా 1083 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1069 మంది హాజరయ్యారు. 30 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఎస్కే ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రానికి 248 విద్యార్థులకు గాను 242 మంది హాజరయ్యారు. మిగిలిన 6మంది పరీక్షలకు హాజరు కాలేదు. జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రానికి 243 మంది హాజరు కావాల్సి ఉండగా 235 వందేమాతరం హాజరయ్యారు. 8 మంది విద్యార్థులు ఆయుర్వేద అయ్యారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు 247 మంది గాను 186 మంది హాజరయ్యారు. ఎనిమిది మంది విద్యార్థులు హాజరు కాలేదు. శ్రీ వివేకానంద ఆంగ్ల మాధ్యమ పాఠశాల పరీక్షా కేంద్రానికి 183 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 181 మంది హాజరయ్యారు. ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రానికి 231 మందు విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 225 మంది మాత్రమే హాజరయ్యారు. మిగతా 6 మంది విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కాలేదు.

విభజించడం గురించి

పిసిసి చీఫ్ షర్మిల మాట్లాడడం హాస్యాస్పదం..

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే నైతికత కాంగ్రెస్‌కు లేదు : జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : జనసేన వైఖరి విభజించు పాలించు అన్నట్లుగా ఉందని పిసిసి చీఫ్ వైయస్ షర్మిల వ్యాఖ్యానించడం హాస్యా స్పదంగా ఉంది. జనసేన అధ్యక్షులు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే నైతికత కాంగ్రెస్కు ఎక్కడ ఉందని జనసేన రాష్ట్ర కార్యనిర్వ హణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ ప్రశ్నించారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన 12వ ఆవిర్భావ సభలో సనాతన ధర్మం గురించి మాట్లాడితే.. కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఉలిక్కి పడుతుందో అందరికీ తెలుసు అన్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడితే మత పిచ్చిగా అభివర్ణించడం వైయస్ షర్మిల రాజకీయ పరిపక్వతత కు నిదర్శనం అన్నారు. రాష్ట్రాన్ని అసంబద్ధంగా విభజించి పాలించాలని చూసిన కాంగ్రెస్కు నాయకత్వం వహిస్తున్న వైయస్ షర్మిల విభజించు పాలించడం గురించి మాట్లాడడం ఏమిటన్నారు. సనాతన ధర్మం భారతీయ జీవన విధానమని... పరమత గౌరవం అందులో ఇమిడి ఉందన్న విషయాన్ని మరచిపోయి మతపరమైన అంశాలను జనసేనకు అంట కట్టాలని వైయస్ షర్మిల వృధా ప్రయత్నం చేస్తున్నారన్నారు. బిజెపి మైకం లో జనసేన ఏనాడు లేదని.. ముందుగా మత రాజకీయాల నుంచి కాంగ్రెస్ బయటపడాలని పితావు పలికారు. మరోసారి పవన్ కళ్యాణ్ కు మత రాజకీయాలు అంటగట్టాలని చూస్తే సహించేది లేదని భవాని రవికుమార్ హెచ్చరించారు.

ఘనంగా జనసేన హరి జన్మదిన వేడుకలు...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జనసేన నాయకులు హరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు జనసేన పార్టీ నాయకులు, మిత్రులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం మిత్రబృందం ఆధ్వర్యంలో కేక్ లు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ప్రభుత్వ భూముల్లో.. పాగ.!!

మొదటి పేజీ తరువాయి

మేమేం తక్కవ అంటున్న చోట నాయకులు :

గుత్తి పట్టణ సమీపంలోని విలువైన భూములకు కొందరు చోట నాయకులు ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. భూ బకాసురులకు కొందరు విఆర్వోలు పూర్తి సహకారం అందిస్తున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గుత్తి రెవిన్యూలోని మటంకు సంబంధించిన విలువైన భూమి ఎలాగైనా స్వాధీనం చేసుకొవాలని వీఆర్వో ల ద్వారా రెవిన్యూ అధికారి రూ.11లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. అదేవిధంగా పి ఎర్రగుడి రెవెన్యూలో పంచాయతీ విఆర్వోకు తెలియకుండా మరోక విఆర్వో భూమి వైట్ ల్యాండ్ లో నమోదు చేయిస్తానాని రూ.6లక్షలు భేరం చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఇలా చెప్పుకుంటూ పోతే ఆ ఇద్దరు వీఆర్వో ల కనుసన్నల్లో తహశీల్దార్ కార్యాలయం నడుస్తుందని చెప్పవచ్చు.

ప్రభుత్వ భూముల్లో విక్రయాలు

గుత్తి రెవిన్యూ సర్వే నెంబర్ 644 కొత్తపేట 669, 431తో పాటు మరికొన్ని సర్వే నెంబర్లులో విలువైన భూములలో యథేచ్ఛగా విక్రయాలు

ఆక్రమణకు గురవుతున్న విలువైన ప్రభుత్వ భూమి

కొనసాగుతున్నాయి. లచ్చానిపల్లి రోడ్డు లో జగనన్న కాలనీ సమీపంలోని ప్రభుత్వ భూమిలో ప్లాట్లు వేసి కొందరు చోట నాయకుల సెంటు రూ.80వేలు నుండి రూ.1.50 లక్ష వరకు విక్రయాలు చేస్తు సొమ్ము చేసుకుంటున్నట్లు బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కావడమే కాకుండా అమాయకులైన ప్రజలను మోసం చేస్తున్నారని సమాచారం. అంతేకాకుండా జగనన్న కాలనీలో కాలనీ అభివృద్ధి కొరకు ఉంచిన 18సెంట్లు స్థలంను కొందరు నేతలు ఆక్రమించుకున్నారు. ఇంతా జరుగుతున్న రెవిన్యూ అధికారులు చూసి చూడనట్లు ఉన్నారని పలువురు విమర్శిస్తున్నారు.

ముస్లింలకు రంజాన్ తోఫా ఇవ్వాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తాం

గత ఐదేళ్లలో మైనార్టీలకు ఉన్న పథకాలన్నీ ఎత్తివేశారు

ఇఫ్తార్ విందు కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం నగరం మత సామ్రాస్యానికి ప్రతీకగా ఉంది

రంజాన్ కి వారం రోజులు ముందే మసీదుల్లో మరమ్మతులు, మౌలిక సదుపాయాలు కల్పించాం

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : గతంలో ముస్లిం సోదరులకు రంజాన్ వచ్చిందంటే పండుగ ఘనంగా చేసుకునే విధంగా తోఫా ఇచ్చేవారని.. అయితే గత ఐదేళ్లలో దానిని రద్దు చేశారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రంజాన్ తోఫా తిరిగి ప్రారంభించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గుల్జర్ పేటలోని మసీదులో టిడిపి మైనార్టీ నాయకుడు ఖలందర్, ఆజాద్ నగర్ లో టిడిపి నాయకుడు నూర్ మహమ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారిచేత ఉపవాస దీక్షలో విరిమింపజేశారు ఆ తర్వాత ముస్లిం సోదరులకు స్వయంగా ఆయన భోజనం వడ్డించారు. వారితో కలిసి భోజనం కూడా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని నగరంలో హిందువులు, ముస్లింలు ఒకరికొకరు సహకరించుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ మాసం మారుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ముస్లిం సోదరులు అంటే ప్రత్యేకమైన అభిమానం ఉందని అన్నారు. అందుకే

రంజాన్ కు వారం ముందే మసీదుల్లో మరమ్మతులు మౌలిక వసతులు కల్పనకు నిధులు ఇచ్చారన్నారు. నగరంలోని మసీదుల్లో మౌలిక వసతుల కల్పన చేసే విధంగా మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చామన్నారు. గత ఐదేళ్లలో ముస్లింలకు ఇచ్చే అనేక పథకాలు జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చిన తర్వాతే మళ్ళీ ముస్లిం సోదరులకు పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయించి వారి సంక్షేమం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, టీడీపి మైనార్టీ విభాగ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీరాయతి గౌస్ మోద్దిన్, అనంతపురం కార్పొరేటర్ జనబలం బాబా, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సైఫుద్దిన్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, మైనార్టీ నాయకుడు తాజుద్దీన్, రియాజ్ టీడిపి నాయకులు సికిందర్ టిడిపి మైనార్టీ నాయకులు తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నగరపాలకలో.. బడ్జెట్ సమావేశం రసాభాస!

● 8 నెలలు ఏం చేశారంటూ ఎమ్మెల్యే పై తిరగబడ్డ వైసీపీ కార్పొరేటర్లు ● మీరు తిన్న ప్రజా సొమ్ము కక్కిస్తా మేయర్ పై ఎమ్మెల్యే ఫైర్ ● సమస్యలపై గళం విప్పిన కార్పొరేటర్లు

● ప్రతిదీ తన భుజంపై వేసుకొని సర్ది చెప్పిన కమీషనర్ స్వామి

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థలో సోమవారం జరిగిన బడ్జెట్ సమావేశం రసాభాసగా సాగింది. నగరంలోని కార్పొరేటర్లు ఒక్కొక్కరిగా బడ్జెట్ 135 కోట్ల అజెండాను చదువుతుండగానే సమస్యలపై తమ గళం విప్పారు. కుక్కల బెడదా అధికంగా ఉందని, శానిటేషన్ డివిజన్లో పడకేసిందని, ఏపీఎండిపి పైప్ లైన్ ఏర్పాటులో తొవ్విన గుంతలు పూడ్చని కారణంగా సగం రోడ్లో అక్కడక్కడ ప్యాచ్ లు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ఆవేదన చెందారు, ఇలా ఒక్కొక్కడి

నగరంలోని సమస్యలను సభ్యులు కన్నీటితో మేయర్, ఎమ్మెల్యే, కమిషనర్ ముందు ఉంచారు. ప్రజా సమస్యలు పరిష్కరించలేని తాము డివిజన్లో తల ఎత్తుకొని తిరగలేకపోతున్నామని కార్పొరేటర్ గా గెలిచి కూడా ప్రజల సమస్యలు పరిష్కరించలేక ప్రజాధరణ కోల్పోతున్నామని ఆవేదన చెందారు. ఇదిలా ఉంటే... మాది అభివృద్ధి అవినీతి మీది ఎమ్మెల్యే వర్సెస్ మేయర్ నగరంలోని కార్పొరేటర్ నరసింహులు తాము నాలుగేళ్లలో ఇంత అభివృద్ధి చేశామని గొప్పగా చెబుతుండగానే అర్బన్ ఎమ్మెల్యే ప్రసాదు బదులు సమాధానం ఇచ్చారు. నాలుగేళ్లలో మొత్తం అవినీతి జరిగిందని గుత్తి రోడ్డు డంపింగ్ యార్డ్ లో చెత్త మొదలు, కుక్కలకు ఆపరేషన్ చేయకున్నా చేసినట్లుగా , మొక్కల పేరుతో శానిటేషన్ పేరుతో లెక్కకు మించిన అవినీతి చేశారని వాటన్నింటిపై విచారణ జరుగుతుందని అన్నారు అందుకు మేయర్ తనదైన రీతిలో స్పందిస్తూ చాలు చాలు చాలు కూర్చో కూర్చో మేము చూసాములే మీ ఎనిమిది నెలల పాలన ప్రజలకు ఏమి చేశారని మా అభివృద్ధి నీ అవినీతి అని అంటున్నారు అంటూ ఘాటుగా బదులు సమాధానం ఇచ్చారు. మేయర్ కు మద్దతుగా కౌన్సిల్లోని అధిక శాతం సభ్యులంతా ఎమ్మెల్యే పైన మాటలతో యుద్ధం చేశారు. ఇలా ఒకరిలో ఒకరు చూసుకుందాం అంటూ సవాల్ కూడా విసురుకున్నారు. అయితే నగరంలోని కార్పొరేటర్ సభ్యులంతా బడ్జెట్ సమావేశంలో లేవనెత్తిన సమస్యలన్నింటినీ తన భుజస్తంబాలపై వేసుకొని కమిషనర్ స్వామి ప్రతిదీ పరిష్కారం చేస్తామని అందర్నీ సర్ది పుచ్చే ప్రయత్నం చేశారు.

మున్సిపల్ ఆస్తులలో పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం... కార్పొరేటర్ సైపుల్లా

ట్రేడ్ లైసెన్స్ వసూళ్లు... పై ఆగ్రహం.. కార్పొరేటర్ అబూసలేహా

నగరపాలక బడ్జెట్ సమావేశపు దృశ్యాలు

శ్రీ సత్యసాయి జిల్లా ఐసీడీఎస్ పీడీగా తోట శ్రీదేవి

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా ఐసీడీఎస్ పీడీగా తోట శ్రీదేవి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గుంటూరులోని ఐసీడీఎస్ డైరెక్టరేట్ కార్యాలయంలో పని చేస్తున్న శ్రీదేవిని శ్రీ సత్యసాయి జిల్లా ఇంచార్జ్ పీడీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. 2008 బ్యాచ్ కు చెందిన శ్రీదేవి.. అనంతపురం జిల్లా తాడిపత్రి ఏసీడీపీఓగా గతంలో పోస్టింగ్ ఇచ్చారు.అయితే డిప్యూటేషన్ పై డైరెక్టరేట్ లో పని చేస్తున్న ఆమెను శ్రీ సత్యసాయి జిల్లా ఇంచార్జ్ పీడీగా నియమించారు.ఇప్పటి వరకు ఇంచార్జ్ పీడీగా పని చేసిన ఓ.డి.చెరువు సీడీపీఓ సుధా వరలక్ష్మి నుంచి ఆమె బాధ్యతలు తీసుకున్నారు అంతకు ముందు కొత్త పీడీ శ్రీదేవి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమొక్క అందించగా.. ఆమెకు కలెక్టర్ చేతన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి వెళ్లారు. కొత్త పీడీకి ఐసీడీఎస్, ఐసీపీఎస్, సఖి సెంటర్, డీవీసీ, చైల్డ్ లైన్ ఉద్యోగులతో పాటు సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ముస్లింలకు రంజాన్ తోఫా ఇవ్వాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం లందరికీ రంజాన్ తోఫా అందించాలని అనంతపురం అర్బన్ తహా సిల్దార్ హరికు మార్ కు ఆవాజ్ నగర్ కమిటీ కార్యదర్శి వలి ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వలి మాట్లాడుతూ 2014 నుంచి 19 వరకు చంద్రబాబు ప్రభుత్వం సంక్రాంతి, రంజాన్ ,క్రిస్మస్ తోఫా ఇచ్చేదని,కానీ ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం సంక్రాంతి కానుక మరిచిందన్నారు. రంజాన్ తోఫా ఇంతవరకు ఊసే లేదని, మైనార్టీలకు ఓటు బ్యాంకు వినియోగించుకుంటుందన్నారు. రంజాన్ తోఫా, సబ్సిడీ రుణాలు గాని లేవు కనుక ఇప్పటికైనా కూటమి ప్రభుత్వానికి రంజాన్ తోఫా సబ్సిడీ రుణాలు,ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు లతీఫ్, దాదు ,బాబావాలి, రెహమాన్, హుస్సేన్, మహమ్మద్ భాష, మస్తాన్వలి, రఫీ హిమాం నూర్ భాషా, రియాజ్, బీరప్ప, వలి, దాదా ఖలందర్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

19 నుంచి ఆధార్ క్యాంపులు - ఎంపీడీవో

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీల్లో ఈనెల 19 నుంచి 28 వరకు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దివాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 19,20,21,22 తేదీలల్లో ఉప్పరపల్లి, అనంతపురము 01, 02 గ్రామ పంచాయితీల్లో ,25న రుద్రంపేట 01, కక్కలపల్లి కాలనీ -01,రాచానుపల్లి, కక్కలపల్లి రూరల్ గ్రామ పంచాయతీలు, 26న రుద్రంపేట-2, కక్కలపల్లి కాలనీ -02, రాచానుపల్లి, కక్కలపల్లి కాలనీలు, 27న రుద్రంపేట -03, కురుగుంట , ఎన్.ఎన్ కుంట, కాటిగానికాలువ, 28న రుద్రంపేట-4, కామారుపల్లి, ఎన్.ఎన్ కుంట, ఆలమూరు గ్రామ పంచాఇయతీల్లో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. చిన్నపిల్లలకు నూతన ఆధార్‌కార్డులు, పాత ఆధార్‌కార్డుల్లో మార్పులు, చెర్పులను తగిన ధృవీకరణ పత్రాలు తీసుకువచ్చి ఆప్డేట్ చేసుకోవాలని, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి : ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వి రత్న పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి 50 , ఫిర్యాదులు అందాయి ఫిర్యాదుదారులతో . ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డీఎస్పీ విజయకుమార్ , మహిళా పిఎస్ డిఎస్పి ఆదినారాయణ, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

మోహిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన ఖాద్రీశుడు

కదిరి, మేజర్ న్యూస్ : శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి స్వామి వారు మోహిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తిరువీధుల్లో విద్యుత్ దీప కాంతుల మధ్య మోహిని రూపంలో ఊరేగిన దేవదేవుడు తిలకించేందుకు భక్తులు పోటీ పడ్డారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి యాగశాలలో నిత్య కైంకర్యాలు పూర్తిచేసిన అనంతరం మంట మంట పోత్సవంకు స్వామివారిని చేర్చారు. ఆచార్య రిత్విక్కులు మంత్రోచ్ఛారణల మధ్య మోహిని ఉత్సవం నిర్వహిం చారు. ప్రత్యేక అలంకరణలో భక్తులకు శ్రీవారు కనువిందు చేశారు. ఉత్సవ కార్యక్రమానికి పట్టణానికి చెందిన కోట వెంకట కృష్ణ మూర్తి, కోట శాంతాదేవి కుమారులు ఉభయదారులు గా వ్యవహరించారు. దేవ దానవుల పాలసముద్రాన్ని చిలుకగా.. వచ్చిన అమృతాన్ని సాక్షాత్తు శ్రీ మహా విష్ణువు మోహిని అవతారం మెత్తి దేవతలకు మాత్రమే పంచడంలో విజయం సాధించిన ట్లు పురాణ కథనం. దుష్ట స్వభావం కలిగిన ప్రజానీకానికి జీవితంలో సుఖ, శాంతులు కరువతాయని , సద్బుద్ధి కలిగి ఉంటే అమృత ఫలం దక్కుతుంద నే సందేశాన్ని ఇచ్చేలా సోమవారం రాత్రి శ్రీవారు మోహిని రూపంలో భక్తులను సమ్మోహనం చేశారు. నాడు దేవ దానవులకు మాత్రమే మోహిని రూపంలో దర్శనమిచ్చిన శ్రీ మహావిష్ణువు బ్రహ్మోత్సవాలలో అదే రూపంలో దర్శనమిస్తునడంతో స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చా రు. దీంతో ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలు భక్తులతో క్రిక్కిరిసిపో యింది. మోహిని రూపంలో తిరుమాడ వీధుల్లో ఊరేగే శ్రీవారిని దర్శించుకుని సద్బుద్ధి పొందుతారని భక్తుల నమ్మకం. సోమవారం ఉదయమే వివిధ ప్రాంతాల నుంచి పట్టణానికి అధిక సంఖ్యలో చేరుకున్న భక్తులు రాత్రి మోహిని రూపంలో ఉన్న స్వామివారిని కనులారా వీక్షించి త రించిపోయారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి, ఆలయ ప్రధానార్చకులు పాల్గొన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా కదిరి డీఎస్పీ శివన్నారాయణ స్వామి ఆధ్వర్యంలో పట్టణ డివి నారాయణ రెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది బందోబస్తు చేపట్టారు.

తాగునీటి సమస్యపై ఆర్డీవోలు నిరంతర పర్యవేక్షణ కలిగి ఉండాలి : కలెక్టర్

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి త్రాగునీరు, వడగాల్పులు, పి-4 సర్వే , రీ సర్వే, పి జి ఆర్ ఎస్ తదితర అంశాలపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డిలు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేసవిలో వడగాల్పులు, ఎండలు ఎక్కువగా ఉంటాయనే విపత్తుల శాఖ హెచ్చరికలను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో త్రాగునీటి సమస్య తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి నీటిఎద్దటి లేకుండా మున్సిపల్ కమీషనర్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. అవసరమైన చోట చలివేంద్రాల ఏర్పాటుకు ఆయా ప్రాంతాలను గుర్తించాలన్నారు. కలెక్టర్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల న్నారు. వచ్చే మూడు నెలలు ఎంతో కీలకమని, ముందే త్రాగునీటి సరఫరా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఈవో

పిఆర్డిలు తమ పరిధిలో ఉన్న త్రాగునీటి వనరులపై పూర్తి సమాచారం కలిగి వుండాలన్నారు. త్రాగునీటి సరఫరాలపై ఎక్కడా ప్రతికూల వార్తలు రాకూడదని స్పష్టం చేశారు. జిల్లాలోని అందరు ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్లు సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలి కోడ్ ప్రశ్నావళి సర్వే పూర్తి చేయాలి ఆదేశించారు. మోడల్ సర్వే,ఇంటి నుండి పని, ఏపీ నాన్-రెసిడెంట్సి, సిటిజెన్ డెత్ ఆడిట్ రిపోర్ట్,సిటిజన్ ఈకేవైసీ మొదలైన అంశాలపై సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూరీ సర్వే కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అన్ని సచివాల యాలలో పిజిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ ప్రారంభిం చాలని, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, పంచాయతీ కార్యదర్శి అడ్మిన్ కార్యదర్శితో సమన్వయం చేసుకోవాలన్నారు.

జిల్లాలో 10వ తరగతి పరీక్ష కేంద్రాల పరిసరాలలో డ్రోన్లతో నిఘా

- పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా ఈరోజు ప్రారంభమైన పదవ తరగతి పరీక్షా కేంద్రాల పరిసరాలలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు డ్రోన్ల ద్వారా నిఘా వేశారు. అంతేకాకుండా... ఆయా పోలీసులు పటిష్ట బందోబస్తు చేపట్టారు. జిల్లాలోని కళ్యాణదుర్గం, తదితర ప్రాంతాలలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాల పరిసరాలలో డ్రోన్లు ఎగురవేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు... ప్రత్యేక పోలీసు బృందాలచే పరీక్షా కేంద్రాల వద్ద పెట్రోలింగ్ చేపట్టడం, పరీక్ష కేంద్రాల సమీప ప్రాంతాల్లో పరీక్షలు ముగిసేంతవరకు జిరాక్స్/ప్రింటింగ్ సెంటర్లు మూసివేయడం మరియు పరీక్షలలో పాల్గొనే విద్యార్థులు, పరీక్షల నిర్వహణ ఆయా స్కూళ్ల సిబ్బంది మినహా ఎవర్నీ ఆ పరిసర ప్రాంతాల్లోకి రాకుండా పరిస్థితులను సమీక్షించారు. దీంతోపాటు పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లే

విద్యార్థులు ఎలాంటి సెల్ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, పర్సులు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. పరీక్షలు సజావుగా, సాఫీగా జరగడానికి జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి జిల్లా పోలీస్ శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది.

మీటర్ లీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి

ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: ట్రాన్స్కో విద్యుత్తు రీడర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని మీటర్ రీడర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కిరణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ గత 20ఏళ్లగా పనిచేసు బిన్నామన్నారు. అయితేరీచార్జ్ మీటర్లు వస్తున్న క్రమంలో మీటర్రిడర్స్ ఉపాది కోల్పోయే అవకాశం ఉందన్నారు. మంగళవారం ట్రాన్స్ కో డీఈ కార్యాలయ ఎదుట, 20ఎస్సీకార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. 24న కలెక్టరు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా 275 సీఎండీ కార్యాలయం ఎదుట కూడా దర్నాకు సిద్ధమయ్యామన్నారు. అదే విధంగా కనీస వేతనం అమలుచేయాలని, మీటర్ రీడర్స్ను ఎస్కో అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీరికి ఏఐటీయూసీ నాయకులు ఎర్రంశెట్టిరమణ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్ జిల్లా. కోశాదికారి బీసీ దస్తగిరిరాజు, నాయకులు జగదీశ్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

సజావుగా పదవ తరగతి పరీక్షలు

ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలో సోమవారం జరిగిన పదోవ తరగతి పరీక్షలు సజావుగా జరిగాయి. మొత్తం 11 పరీక్షా కేంద్రాలలో 2443 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 2430 మంది విద్యార్థులు హాజరయ్యారు. 13 మంది గైర్హాజరయ్యారని ఎంఈఓ-1, రాజేశ్వరి, ఎంఈఓ-2 గో పాలానాయక్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద డీఎస్పీ హేమంత్ కుమార్, వన్ టౌన్ సీఐనాగేంద్రప్రసాద్లు బందోబస్తును పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి ధైర్యం చెప్పి వెళ్లారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ను పోలీసులు అమలు చేశారు.

మొదటి రోజు సజావుగా టెన్త్ పరీక్షలు

గోరంట్ల, మేజర్ న్యూస్ : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా గోరంట్ల మండలంలోని ఐదు సెంటర్లలో 1110మంది విద్యార్థులకు గాను 1097మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు మండల విద్యాధికారి గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా 13 మంది విద్యార్థులు హాజరు కాలేదన్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 207 మంది విద్యార్థులకు గాను 205 మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లా పరిషత్ ఉర్దూ హై స్కూల్ నందు 185 మంది విద్యార్థులకు గాను 184 మంది విద్యార్థులకు హాజరయ్యారు. శ్రీ చైతన్య ఏ సెంటర్ నందు 218 మంది విద్యార్థులకు గాను 215 మంది విద్యార్థులు హాజరయ్యారు. శ్రీ చైతన్య బి సెంటర్ నందు 250 మంది విద్యార్థులకు గాను 246 మంది విద్యార్థులు హాజరయ్యారు. వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు 250 మంది విద్యార్థులకు గారు 248 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ లక్ష్మీదేవి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదేవిధంగా మండల విద్యాధికారులు జాన్ రెడ్డప్ప గోపాల్ లు పరీక్ష కేంద్రాలలో సదుపాయాలు ఇన్విజిలేటర్లు, ఫర్నిచర్, పరీక్షలు సజావుగా జరిగేందుకు చర్యలు చేపట్టారు.

22న మండల సర్వసభ్య సమావేశం -ఎంపీడీవో

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం ఈనెల 22న మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి.దివాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 :30 గంటలకు సమావేశ భవనానికి ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, గ్రామాల సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఎంపీడీవో తెలియజేశారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ శాఖల నుంచి పూర్తి సమాచారంతో సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీవో తెలియజేశారు.

ఎస్బిఐ వ్యక్తిగత ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోండి

ఎస్బిఐ ప్రధాన శాఖ మేనేజర్ పి సందీప్

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఎస్బిఐ బ్యాంకు వారి వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ప్రధాన శాఖ ఎస్బిఐ మేనేజర్ పి సందీప్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సంవత్సరానికి కేవలం 2000 రూపాయలు (రోజుకు కేవలం 6 రూపాయలతో) పాలసీకి డబ్బు కట్టాలని తెలిపారు. దీనివల్ల 40 లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. రోడ్డు ప్రమాదం వల్ల గాని, కరెంటు షాక్ వల్ల కానీ, వరదలు వల్ల కానీ, భూకంపం వల్ల కానీ, పాము కాటు వల్ల కానీ, తేలు కాటు వల్ల గాని ఈ ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. అంతేకాకుండా పాలసీదారునికి ప్రమాదం సంభవిస్తే నామినీకి 40 లక్షల రూపాయలు బీమా నగదు పొందగలిగే అవకాశం ఉందని తెలిపారు. ఎస్బిఐ ప్రజల సేవలో నిరంతరం ఉంటూ సేవలు చేయడం జరుగుతోందని తెలిపారు. ఇటువంటి పాలసీ సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

చేనేతలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని కూటమి ప్రభుత్వం

- కళాజ్యోతి సర్కిల్లో చేనేత కార్మిక సంఘం అర్ధనగ్న ప్రదర్శన

ధర్మవరం మేజర్ న్యూస్: చేనేతలకు రాష్ట్ర బడ్జెట్లో జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ చేనేత కార్మికసంఘం ఆధ్వర్యంలో స్థానిక కళాజ్యోతిసర్కిలో అంబేద్కర్ విగ్రహం ఎదుట అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ మేరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. ఈ సందర్భంగా ఏపీ చేనేత కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుడగవెం కటనారాయణ మాట్లాడుతూ... ఎన్నికల ముందు చేనేత కార్మికులకు అన్ని విధాల ఆదుకుంటామని, చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రద్దు చేస్తామని, 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తామని సొసైటీలకు ఆప్కో ద్వారా ఇవ్వాల్సిన బకాయిలు తీర్చడానికి నిధులు కేటారుస్తామని ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేశ్ల లు ఇచ్చిన హామీలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపుల్లో 2 వేల కోట్లు కేటాయించి ఆదుకుంటారని ఆశించిన నేతన్నలకు నిరాశే మిగిలిందన్నారు. కేవలం 138 కోట్లు మాత్రమే కేటాయించి ఇచ్చిన విస్మరించారు. గత వైసిపి ప్రభుత్వం ఇస్తున్న నేతన్న నేస్తం 24 వేల రూపాయలు ఈ పథకాన్ని రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత వస్త్రాలకు రిబెట్ తో పాటు సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాలని కార్మికులు రెండున్నర సెంట్ల స్థలం వచ్చి వర్క్ షెడ్ తో కూడిన ఇంటిని నిర్మించాలని తదితర డిమాండ్లు పరిష్కరించాలన్నారు. అదేవిధంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరంలో చేనేతల ఆత్మహత్యలు వలస నివారణకు కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలా లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నంపల్లి శ్రీనివాసులు, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, నాయకులు ఆదినారాయణ, శ్రీనివాసులు, శ్రీధర్, బాల రంగయ్య, కొండ, పెద్దకోట్ల గణేష్, కేశవ, రమణ, మల్లికార్జున, రమేష్ పాల్గొన్నారు.

మంత్రి ఇలాకాలో మట్టి అక్రమ రవాణా

లాభార్జనే ధ్యేయంగా రియాలిస్టేట్ వ్యాపారస్తులు

గోరంట్ల, మేజర్ న్యూస్ : భూములు చదును కోసం యథేచ్ఛగా అక్రమ మట్టిని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఇలాకాలో తరలిస్తున్నారు. రియలేస్టేట్ వ్యాపారుల భూములు చదును చేసి ప్లాట్లు ఏర్పాటు చేసుకోవడానికి యథేచ్ఛగా అక్రమ మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. అలాగే అడ్డగించిన వారికి మంత్రి సవితమ్మ చెప్పింది అంటూ తప్పుడు ప్రచారానికి పాల్పడుతు కొందరు బరితెగించారు. గోరంట్ల మండలంలోని పాలసముద్రం చెరువు నుండి సోమవారం నాడు పట్టపగలు యథేచ్ఛగా చెరువు మట్టిని అక్రమంగా ఇటచి వాహనాల సహాయంతో పెద్దపెద్ద టిప్పర్లు ద్వారా దేవుల చెరువు సమీపంలో ఓ వైకాపా పార్టీ సానుభూతి పరుడు వేస్తున్న వెంచర్ భూమిని చదును చేయడానికి అక్రమంగా పాలసముద్రం చెరువు మట్టిని తరలిస్తున్న విషయం తెలుసుకొన్న స్థానిక తెలుగుదేశం నాయకులు మనోహర్, హరిశరెడ్డి, నరసింహ మూర్తి, గంగాధర్, ఇర్షాద్, చెరువు కమిటీ చెర్మన్ హరినాథ్ రెడ్డి రైతులు వెంటనే ఇరిగేషన్ రెవిన్యూ పోలీస్ శాఖల అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. అలాగే పలువురు రైతులు అక్రమంగా మట్టిని తరలిస్తున్న చెరువు వద్దకు వెళ్లి ఎవరూ మీరు ఇక్కడ చెరువు మట్టి తరలించడానికి సంబంధించిన శాఖ అధికారులు అనుమతులు ఉన్నాయా అంటూ అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహన దారులను రైతులు నిలదీశారు. దీంతో అక్రమ మట్టి తరలింపుకు కీలకపాత్ర పోషించిన ఉపాధి హామీ పిల్డ్ అసిస్టెంట్ నరేష్ కల్పించుకుని నా చెరువులు నేను మట్టి తొలుకోవడానికి ఎవరి అనుమతులు అక్కర్లేదంటూ రైతులతో మీడియా ముందే వాగ్వివాదం చేశారు. పైగా మాకు మంత్రి సవితమ్మ అనుమతులు ఇచ్చారని, ప్రశ్నించే వారిని నిమ్మించేందుకు ప్రయత్నం చేసినట్లు సమాచారం. దీంతో రైతులు, నాయకులు ఎదురు తిరగడంతో మట్టి రవాణా నిలిపివేశారు. పాలసముద్రం చెరువు నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న విషయాన్ని పలువురు రైతులతో పాటు కూటమి నాయకులు ఇరిగేషన్ శాఖ డి.ఇ లక్ష్మినారాయణ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించి ఇరిగేషన్ శాఖ డిఇ లక్ష్మీనారాయణ పాలసముద్రం చెరువులో అక్రమ మట్టిని తరలిస్తున్న ఇటచి వాహనాన్ని సీజ్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు డిఇ లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలో ఎక్కడైనా ఎవరైనా ఇరిగేషన్ శాఖ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిఇ హెచ్చరించారు.

పేదలకు కంటి వెలుగును ప్రసాదించడమే లక్ష్యం

- రోటరీ క్లబ్ కమిటీ

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పేద ప్రజలకు కంటి వెలుగులు ప్రసాదించడమే మా యొక్క లక్ష్యము అని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాంస్కృతిక మండలి లో ఈ నెల 23వ తేదీ ఆదివారం నిర్వహించబడే ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం యొక్క కరపత్రాలను వారు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరం రోటరీ క్లబ్, శంకరా కంటి ఆసుపత్రి - బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు కొత్తపల్లి ఉలిక్కి రెడ్డి జ్ఞాపకార్థం భార్య కొత్తపల్లి సరస్వతమ్మ, కోదండరాం లలితమ్మ, కీర్తిశేషులు లక్ష్మీ దేవమ్మ, కృష్ణమూర్తి రావు జ్ఞాపకార్థం వారి కుమారులు నిర్వహించుచున్నారని తెలిపారు. ఈ ఉచిత కంటి శిబిరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉదయం ఏడు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తామని తెలిపారు. కంటి నిపుణుల సలహాలతో కళ్ళల్లో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్లు, ఉచిత రవాణా సౌకర్యం, ఉచితంగా అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరానికి బిపి, షుగర్ ఉన్నవాళ్లు పరీక్షలు నిర్వహించుకొని తగ్గించుకొని రావాలని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకుని కంటి వెలుగును ప్రసాదించుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 94409 29894 కు గాని 9493361692 గాని 994937590కు గాని సంప్రదించాలని తెలిపారు.

ఆటోలో ఓవర్ లోడు..ఓవర్ స్పీడు ప్రమాదకరం..

మడకశిర మేజర్ న్యూస్: మడకశిర పట్టణంలో జిల్లా ఎస్పీ రత్న ట్రైనీ డీఎస్పీ ఉదయ పావని ఆదేశాల మేరకు.. పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం రోజు మడకశిర రాజీవ్ గాంధీ సర్కిల్ నందు సోమవారం రోజు ఆటో డ్రైవర్స్,యూనియన్ సభ్యులతో మడకశిర పోలీస్ సిబ్బంది.రోడ్డు భద్రత అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు తొలుతగా ఆటోలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి అనంతరం ఆటో ఓనర్లు ఆటోలకు సంబంధించిన ఇన్సూరెన్స్ ఇతర రికార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఆటో డ్రైవర్లకు తప్పనిసరిగా లైసెన్స్ ను పొంది ఉండాలనన్నారు. కార్యక్రమంలో మడకశిర పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆటో డ్రైవర్లు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎండిన భారీ వృక్షం - ప్రమాదపు అంచుల్లో ప్రజలు..

మడకశిర మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా మడకశిర పట్టణంలో ఎంపీడీవో ఆఫీస్ ఆవరణం ప్రహరీ గోడకు ఆనుకుని ఉన్న పెద్ద వృక్షం ఒకటి పూర్తిగా ఎండిపోయి కొమ్మలు కొమ్మలుగా పక్కనే ఉన్న రహదారిపై కిందప పడుతున్నాయి రహదారికి అడ్డంగా పడిపోవడానికి సిద్ధంగా ఉన్నది ప్రయాణికులు పట్టణవాసులు బాటసారులు ఎండిన వృక్షాన్ని చూసి భయాందోళనకు గురవుతున్నారు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చొరవ తీసుకుని వృక్షాన్ని తొలగించాలని పలువురు కోరుతున్నారు.

పంటలు ఎండిపోతున్నాయి.. నీటిని విడుదల చేయండి

చిలమత్తూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కోడూరు గ్రామంలో కోడూరు చెరువు కింద పంటలు పండిస్తున్న పొలాలకు నీరు వదలాలని కోరుతూ సోమవారం కోడూరు గ్రామ రైతులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిప్యూటీ తహసీల్దార్ జగన్నాథ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చెరువు కింద మొక్కజొన్న, రాగి, వరి పంటలు పండిస్తున్నామన్నారు. వేసవి ఎండలు తీవ్రమవడంతో వేసిన పంటలు దాదాపు 100 ఎకరాల వరకు కుషా వతి నదిలో ఉన్న నీటి ద్వారా నీటిని పంటలకు అందించుకుంటూ ఉండేవారమన్నారు. ఆ కుషా వతి నదిలో కూడా ఇప్పుడు నీరు ఇంకి పోవడంతో పంటలకు నీరందక ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆ పంటలకు చెరువులో ఉన్న నీటిని కుషావతి నదిలోకి వదిలి పంటలు ఎండి పోకుండా కోడూరు చెరువు ద్వారా నీటిని అందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాలల నూతన జిల్లా కార్యదర్శిగా బ్లూమూన్ శివశంకర్ ఎన్నిక

కదిరి, మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాలల నూతన యాజమాన్య కమిటీ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతపురం నగరం లోని నలంద డిగ్రీ కళాశాలలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 69 ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులతో పాటు కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. కదిరి పట్టణంలోని బ్లూ మూన్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మంచి శివ శంకర్ ను జిల్లా కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ప్రైవేటు కళాశాలల్లో నెలకొన్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు పెద్ద రాసు భక్తవత్సలం, ఉపాధ్యక్షులు కే బి చౌదరి, సెక్రటరీ మంచి శివశంకర్, జాయింట్ సెక్రటరీ వేణుగోపాల్, కోశాధికారి సత్య నారాయణ, కార్యవర్గ సభ్యులు డాక్టర్ సుబ్బారావు ,డాక్టర్ వనజ ,డాక్టర్ బసయ్య, రాములను ప్రైవేట్ కళాశాల యాజమాన్య సభ్యులు అభినందించారు.

38శక్తిపీఠాలను దర్శించుకున్న తపస్వి..

మడకశిర మేజర్ న్యూస్:శ్రీ నర్మదానంద బ్రహ్మచారి అను ఒక మహా గొప్పతపస్వి దాదాపు మూడు సంవత్సరముల మూడు నెలలుగా పాదయాత్ర చేస్తూ దేశంలోని 42 శక్తి పీఠాలను పాదయాత్ర ద్వారానే దర్శనం చేసుకోవాలనే దృఢ సంకల్పంతో ఇప్పటికీ 38 శక్తిపీఠాలను దర్శించుకున్నారు 39వ శక్తిపీఠం కోసం సత్యసాయి జిల్లా మడకశిర పట్టణం మీదుగా వెళ్తున్న తపస్వికి భక్తిశ్రద్ధలతో ఆహ్వానం పలికిన మడకశిర వాసులు అనంతరం ఆయన దర్శన భాగ్యం కోసం అధిక సంఖ్యలో ప్రజలు పట్టణానికి విచ్చేసి తపస్వితో పలు విషయాల గురించి చర్చించి అడిగి తెలుసుకుని ఆయన దర్శన భాగ్యం కలిగించుకున్నారు.

జాబులు.. నా జేబులో ఉన్నాయ్..

- నాకు పరిటాల శ్రీరామ్ తెలుసు..- ఉద్యోగం పేరుతో టోకరా
- డబ్బు తిరిగి ఇమ్మన్నందుకు దాడి - జిల్లా ఎస్పీకి బాధితుడి ఫిర్యాదు

శ్రీసత్య సాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ : ' నాకు పరిటాల శ్రీరామ్ తెలుసు.. జాబులు నా జేబులో ఉన్నాయి.. మీ అబ్బాయికి అనంతపురం కలెక్టర్ ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తా' అంటూ ఓ అమాయకుడికి మాయమాటలు చెప్పి లక్షల రూపాయలు కాజేసిన ఓ మోసగాడి ఉదంతమిది. సోమవారం పుట్టపర్తిలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగంలో బాధితుడు ఈ మేరకు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. జిల్లాలోని ముదిగుబ్బ మండలం పూజారి తాండాకు చెందిన బాధితుడు రమావత్ లాలూ నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముదిగుబ్బ మండలం పొడరాళ్లపల్లికి చెందిన నంబూరి వెంకటనారాయణ తన కుమారుడికి అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని, తనకు తెలుగుదేశం పార్టీ నేత పరిటాల శ్రీరామ్ తెలుసునని మాయ మాటలు చెప్పి రూ. 3 లక్షల 50 వేలు కాజేశాడన్నారు. 2024 జూన్ 19న తన ఇంటిలో కుమారుడి ఉద్యోగం కోసం నంబూరి వెంకట నారాయణకు డబ్బు ఇచ్చానన్నారు. అప్పటినుంచి ఉద్యోగం ఉసెత్తకుండా 9 నెలలుగా తప్పించుకు తిరుగుతున్నాడన్నారు. నిన్న ముదిగుబ్బ రైల్వే గేటు వద్ద డబ్బు తిరిగి ఇవ్వాలని అడగగా, తనను కులం పేరుతో దూషిస్తూ కాలితో తన్ని దాడికి పాల్పడ్డాడన్నారు. తాను కుమారుడి ఉద్యోగం కోసం వడ్డీకి అప్పు తెచ్చి వెంకటనారాయణకు ఇచ్చానని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. తనను మోసగించిన నంబూరి వెంకట నారాయణపై క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు, తన డబ్బును తిరిగి ఇప్పించాలని ఎస్పీకి విన్నవించానన్నారు. తనతో పాటు మరికొందరి వద్ద కూడా ఉద్యోగాలు ఇప్పిస్తానని వెంకటనారాయణ డబ్బు తీసుకొని మోసం చేశాడన్నారు. మోసగాడిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరారు.

పది పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్, ఎంపీడీవో

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ లో సోమవారం ప్రారంభం కాగా, పరీక్షా కేంద్రాన్ని తహసీల్దార్ దేవేంద్ర నాయక్, ఎంపీడీవో అంజనప్ప తనిఖీ చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడ్పీ హైస్కూల్ నందు 176 మంది విద్యార్థులకు గాను 175 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. వేసవికాలం దృష్ట్యా విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. విద్యార్థులు తల్లితండ్రులు ఆందో ళన చెందవద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వహణ అధికారులు రియాజ్, చిన్నప్పయ్య, పోలీస్ సిబ్బంది మౌలా తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య తీర్చాలంటూ రోడ్డుపై మహిళల బైఠాయింపు

అగళి మేజర్ న్యూస్ :అసలే ఎండాకాలం, ఆపై నీటి సమస్య, నెలరోజులుగా తాగునీటి సమస్య తీర్చ లేదంటూ కోడిపల్లి పంచాయతీ ముక్కడం పల్లి గ్రామం దళిత కాలనీ మహిళలు సోమవారం తమ గ్రామంలోని ప్రధాన రోడ్డుపై ఖాళీ బిందెలను రోడ్డుకు అడ్డంగా పెట్టుకుని మహిళలు బైఠాయించారు. తాగునీటి సమస్యను ముందుగానే గుర్తించి ఎమ్మెల్యే కోటా కింద నెల రోజుల క్రితం గ్రామానికి కొత్త బోరును త్రవించారు. దీనిలో నీళ్లు కూడా సమృద్ధిగా పడ్డాయి. అయితే ఇంతవరకు మోటారు ఏర్పాటు చేయడంలో సంబంధించిన సర్పంచు, పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వహిస్తున్నారని మహిళలు వాపోతున్నారు. తాగునీటి కోసం సుమారు రెండు కిలోమీటర్ల దూరం నుంచి వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి నీటిని మహిళలు తీసుకొస్తున్నామన్నారు. బోరు యజమానులు నీటిని పట్టుకొనివ్వటం లేదని విద్యుత్ కోత వల్ల పంటకు నీరు పెట్టలేకపోతున్నామని ఎవరూ రావద్దని బోరు యజమానులు అంటున్నారని వారు తెలిపారు. కుటుంబంలో ఒకరిని తాగునీటి కోసం కేటాయిస్తున్నామని కూలీకి వెళితే గాని కుటుంబం గడవని పరిస్థితి మాదని ఎస్సీ కాలనీ మహిళలు వాపోతున్నారు. కావున సంబంధిత ఉన్నతాధికారులైన స్పందించి మా గ్రామంలోని నీటి సమస్యను తీర్చాలంటూ ముక్కడంపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

లేపాక్షి బస్టాండ్ పార్కింగ్ వేలంపాట

లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఈవో ఆర్డీ ఆనంద్ కుమార్, సర్పంచ్ ఆదినారాయణ ఆధ్వర్యంలో సోమవారం లేపాక్షి బస్టాండ్ తో పాటు వారపు సంత వేలంపాట నిర్వహించారు. బస్టాండులో స్టాండ్ ఫీజు వేలంపాటలో దాదాపుగా 15 మంది పాల్గొన్నారు. సంత వేలంపాటలో 7 మంది పాల్గొన్నారు. బస్టాండ్ లో స్టాండ్ ఫీజు వేలం పోటాపోటీగా సాగింది. చివరకు లేపాక్షి కి చెందిన శంకర్ రెడ్డి రూ.72 లక్షల పదివేల రూపాయల కు చేజిక్కించుకున్నాడు. వారపు సంత లేపాక్షి కి చెందిన సురేష్ 3 లక్షల 26 వేల రూపాయల కు చేజిక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్ , స్థానిక ఎస్సై నరేంద్ర ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి గ్రామ వేలం పాట దారులు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

చిలమత్తూరు, మేజర్ న్యూస్: మండల పరిధి లోని కని శెట్టిపల్లి, వడ్డిపల్లి గ్రామా ల్లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉపాధి కూలీలు పనులు పరిశీలన చేశారు. ఈ సందర్భం గా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఫిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత రెండు నెలలుగా దాదాపు 9 వారాల కు సంబంధించిన ఉపాధి బిల్లులు మంజూరు కాక కూలీలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణ మే పెండింగ్ బిల్లులు, పనిముట్లు, పే స్లిప్ లు, పని ప్రదేశంలో నీటి సౌకర్యం, ప్రథమ చికిత్స బాక్స్ ను ఏర్పాటు చేయాలని పని ముట్ల తో ఉపాధి కూలీలు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఉపాధి కూలీలు ఆదినారాయణ, నంజుడప్ప, నరసమ్మ, సరోజమ్మ, యశోదమ్మ, అక్కమ్మ, రత్నమ్మ, ప్రభావతమ్మ పాల్గొన్నారు.

తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత..

– యథేచ్ఛగా అక్రమ మట్టి దందా..

పరిగి మేజర్ న్యూస్:కొడిగేనహల్లి గ్రామానికే చెందిన సుమారు పది మంది ఓ ముఠాగా ఏర్పడి మట్టి అక్రమ వ్యాపారం చేస్తున్నారు. సుబ్బరాయనిపల్లి చెరువునుంచి మట్టిని 20ట్రాక్టర్లు 2ఎక్సకవేటరు ద్వారా ట్రాక్టర్లకు నింపుతారు. రెండు రోజుల నుంచి ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇక్కడ రోజుకు సగటున వంద ట్రాక్టర్ల మట్టి తరలిపోతోంది.వీరికి హిందూపురం మండలంలో పాత పరిచయాలు ఉండడంతో అక్రమ సంపాదనకు తెరలేపారు. కొన్ని పార్టీలకు చెందిన నాయకులతో మాట్లాడుకొని మట్టి తరలించడానికి దారి పొడవునా మనుష్యులను ఏర్పాటు చేసుకున్నారు. గతంలో ఇసుక తరలించి సొమ్ము చేసుకున్నారు ఇప్పుడు అక్రమట్టి తరలించే వారిని చూసి వారిలా ఆలోచించడం మొదలు పెట్టారు.తూర్పున ఉదయం 6గంటల నుంచి పడమర వైపు సూర్యుడు అస్తమించే వరకూ దాదాపుగా 100నుంచి150 లోడులు మట్టిని లక్ష్యంగా పెట్టుకొని తరలిస్తున్నారు విల్ల గురించి విన్న ఒకే ఒక మంచి మాట మందు తగితే రాక్షసులు తగకుండా ఉండలేరు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీలోకి యువకులు మేదవులు రావాలి అంటున్నారు. దారి చూపాల్సిన మండలం లోని నాయకులు ముసుగులో ఉన్న వారితో చేతులు కలపడంతో వారిలోనూ అక్రమ సంపాదన సృష్టించుకోవాలి అని ఆశలు చిగురిస్తున్నాయి. ప్రజలకు మంచి జరుగుతుంది అంటే కూటమి ప్రభుత్వం వల్లే అని అందరూ గట్టిగా నమ్ముతున్నారు. శ్రీ సత్యసాయి జిల్లాల్లో పరిగి మండలాన్ని కరువు మండలంగా గుర్తించారు. కొంతమంది లాభం కోసం సహజ వనరులను దోచుకుంటున్నారు. అడవిలో వేటగన్ని పట్టుకోవాలంటే ఇంకో ప్రమాదకర వేటగాని వల్లే సాధ్యమౌతుంది. ఈ మండలానికి అలాంటి అధికారులను నియమిస్తే తప్ప మార్పు రాదు అని ప్రజలు మౌనంగా మనసులో మెదడులో ఈ ఘోరాలను దాచుకొంటున్నారు. ఇలాగే కొనసాగితే రాబోవు రోజుల్లో పరిగి మండలంలో ప్రజలు కచ్చితంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అన్ని రకాల వ్యాపారస్తులు ఉంటేనే మేము బాగుంటాము అనే విధంగా పరిగి మండలంలో కొన్ని పార్టీల లీడర్లు కొంత మంది నాయకుల ఆలోచన విధానాలు ఉన్నాయా ఏం చేసినా గమనించేవారు లేరులే అని ఇలా ప్రవర్తిస్తున్నారా అర్థంకాక ప్రజలు చర్చించుకొంటున్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో లండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన పది పరీక్షలు

– జిల్లాలో 104 సెంటర్లలో పరీక్షల నిర్వహణ

– తొలి రోజు 210 విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు

శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్న్యూస్ : శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమైనట్లు జిల్లా విద్యాధికారి కృష్ణప్ప తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, నిబంధనలు పాటిస్తూ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 104 పరీక్షా సెంటర్లు ఏర్పాటు చేశామని, నిర్ణీత సమయానికే పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా తొలిరోజు 21393 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సివుండగా, పరీక్ష 21,183 రాయగా, 210 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు. తొలిరోజు 99.02 శాతం నమోదైనట్లు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు గానూ ప్రతి సెంటర్ నందు పరీక్షల నిర్వహణ అధికారులతో పాటు జిల్లా వ్యాప్తంగా పరీక్షల పర్యవేక్షణకు 51 మంది అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్‌ను, ఫ్లయింగ్ స్క్వాడ్ 9 బ్యాచ్‌లుగా నియమించామని, వీరు పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, మాస్ కాపీయంగ్, చీటీలు అరికట్టే చర్యలు చేపట్టారన్నారు. ప్రతి పరీక్షా సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలు చేశామని, తల్లిదండ్రులను పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల అవతి వైపు ఉండేలా చూశామన్నారు. మిగిలిన పరీక్షలు కూడా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకొంటున్నామని డీఈఓ తెలిపారు.

పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

పుట్టపర్తి. మేజర్ న్యూస్: పదోతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. సోమవారం నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో కలెక్టర్ పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన పదవ తరగతి పరీక్షా కేంద్రంలోని గదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన త్రాగునీరు, ఇతర వసతులను పరిశీలించారు. వైద్యశిబిరాన్ని సందర్శించారు. అనారోగ్యంతో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన మందులను అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంటు ఆఫీసర్ జయ సింహా రావు, చీఫ్ ఎగ్జామ్స్ సూపర్డెంట్ గోపాల్ లు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో డ్రోన్లతో ప్రత్యేక నిఘా

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో జిల్లా కేంద్రంలో డ్రోన్లతో పోలీసులు నిఘా చేపట్టారు. టూ టౌన్ సి.ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సాయి నగర్, ఎస్ ఎస్ బి ఎన్ కాలేజ్, కెఎస్ఆర్ కళాశాల, సుభాష్ రోడ్డు, క్లాక్ టవర్ ప్రాంతాలలో డ్రోన్లు ఎగురవేశారు. ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డుపై అడ్డదిడ్డంగా తోపుడుబండ్లు పెట్టకుండా నిఘా వేసి చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా...నేరాల నియంత్రణ, ఈవ్ టీజింగ్ లకు అవకాశం ఇవ్వకుండా ఆయా ప్రదేశాలలో డ్రోన్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి చర్యలు చేపట్టారు. పదవ తరగతి పరీక్షా కేంద్రాల పరిసర ప్రదేశాలలో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించారు.

సూర్య ఎఫెక్ట్
మండలంలో శ్మశాన వాటిక లేని గ్రామాలకు స్థలం కేటాయిస్తాం

– ఎమ్మార్వో షాబుద్దీన్

బుక్కపట్నం మేజర్ న్యూస్ : నేటి దినపత్రిక సూర్య లో ప్రచురితమైన ఆరడుగుల జాగాకు అగసాట్లేనా అనే కథనం వెలవడించడంతో సోమవారం బుక్కపట్నం తాసిల్దార్ షాబుద్దీన్ సూర్య కథనానికి స్పందించి బుచ్చయ్య గారి పల్లి గ్రామానికి సంబంధించి దళితులకు శ్మశాన వాటిక స్థలాన్ని 1464 సర్వే నంబర్లు 70 సెంట్లు స్థలాన్ని దళిత స్మశాన వాటికి కేటాయిస్తామని పెద్దల సమక్షంలో స్థలాన్ని చూపించారు. అదేవిధంగా మండలం పరిధిలో ఉన్న స్మశాన వాటిక లేని గ్రామాలను గుర్తించి వీలైనంత తొందరగా స్మశాన వాటికలకు స్థలాన్ని కేటాయిస్తామని నేటి దినపత్రిక సూర్య కి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో షాబుద్దీన్ తో పాటు వీఆర్వో శిరీష బుచ్చయ్య గారి పల్లి కాలనీవాసులు గంగులప్ప చెన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు, బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు, గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయిజిల్లాలో సోమ వారం నుంచి జరుగుతున్న పదో తరగతి పరీక్షల నేపథ్యంలో జిల్లా ఎస్పీ వి.రత్న ఉదయం పరీక్ష కేంద్రాలు వద్ద సరళని పర్యవేక్షించారు. పుట్టపర్తి అర్బన్ పరిధిలోని ఎనుములపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ సందర్శించి భద్రత ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పరీక్షలు జరిగే తీరును అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాలు వద్ద విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.. పరీక్షల సమ యంలో విద్యార్థులు కు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రశాంతంగా జరిగే విధంగా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు విధులు నిర్వర్తించాలన్నారు. పరీక్షలు పూర్తయ్యేవరకు అధికారులు , సిబ్బంది అందరు అప్రమత్తంగా విధులు నిర్వర్తిం చాలని సూచించారు. కేంద్రాలలోనికి క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతించాలన్నారు. సెల్ఫోన్లు,స్మార్ట్ వాచెస్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించవద్దన్నారు .పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున విద్యా ర్థులు మినహా ఇతరులను అనుమతిం చరాదన్నారు. సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నిధులు నిర్వహించాలని సూచించారు.

విశాఖ ఉక్కును ప్రైవేటికరణ చేయరాదు

పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర నిరసన

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : విశాఖ ఉక్కును ప్రవేటికర్ణ చేయరాదని సిపిఐ నాయకులు పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర నిరసన చేశారు. ఈ కార్యక్రమానికి సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిలుగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహేష్ మరియు సీపీఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ సీపీఐ రూరర్ కార్యదర్శి రామురాయల్ హాజరై మాట్లాడుతూ అనేక రాష్ట్రాలు, దేశాలతో ముడి పడిన పరిశ్రమ విశాఖ ఉక్కు 11 సంవత్సరాల నుండి ఎన్ డి ఏ ప్రభుత్వం ప్రవేటీకరణకు స్పీడ్ పెంచింది. రాష్ట్రంలో వైయస్సార్, టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక మాట, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట మాట్లాడడం పరిపాటి అయిందన్నారు. ప్రధానంగా విశాఖ ఉక్కు కోసం 1966 అక్టోబర్ 15న టి అమృత్ రావు ఆమరణ నిరాహార దీక్ష ఉద్యమం ప్రారంభించారు. ఆయన కమ్యూనిస్టులు

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినాదాన్ని రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, వ్యవసాయ సంఘం నాయకులు దేవేంద్ర, ఏఐవైఎఫ్ నియోజకవర్గ నాయకులు నందు, పట్టణ అధ్యక్షుడు బాబి, ప్రజానాట్య మండలి మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, పుల్లయ్య రైతు సంఘం నాయకులు ఉమర్ భాష,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గడ్డం బాషా, సిపిఐ నాయకులు మధు, నాగార్జున, నాగరాజు, నూర్ భాషా, వెంకట్ నాయక్, వినోద్ మున్సిపల్ పబ్లిక్ హెల్త్ వర్కర్స్ రమేష్, కార్తీక్ మొదలగువారు పాల్గొన్నారు.

టీచర్ నాగేంద్ర పై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి...

జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి ఎస్సీ ఎస్టీ మాంత్రి కమిటీ సభ్యులు, చియ్యేడు గ్రామస్తులు ఫిర్యాదు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం చియ్యేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పని చేయుచున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు బూడిద నాగేంద్ర పై అనవసరం అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎల్లన్న, గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లకు వేరువేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సాంఘిక శాస్త్ర టీచర్ బూడిద నాగేంద్ర మా చియ్యేడు గ్రామంలో గత 8 సంవత్సరాలుగా పనిచేస్తున్నారన్నారు. ఆయన ఇదే పాఠశాలలో పూర్వ విద్యార్థిగా 1994-99 సంవత్సరం వరకు విద్యను అభ్యసించారన్నారు. ఆయన 2017 సంవత్సరం లో ఇదే పాఠశాల కు సోషల్ టీచర్ గా వచ్చారన్నారు. ఈయన చియ్యేడు గ్రామం లో దళిత కుటుంబానికి చెందిన వ్యక్తి అని, పుట్టుకతోనే ఆయన పోలియో వ్యాధి సోకిన వికలాంగుడు అని అన్నారు. 2017 సంవత్సరం నుండి ఇప్పటి వరకు చియ్యేడు పాఠశాల లో పూర్వ విద్యార్థులు, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, గ్రామస్తుల సహకారంతో ఎన్నో పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. 1998-99 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల ప్రధాన ద్వారం ను (గేట్) రూ. 40 వేలు ఖర్చుతో నిర్మాణం చేశారని, 1996-97 పదవ తరగతి పూర్వ విద్యార్థులు సహకారంతో విద్యార్థులకు సైకిల్ స్టాండ్ ను రూ.60 వేలు తో నిర్మాణం చేశారన్నారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు ఎన్నో చేపట్టాడని, పదో తరగతి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు విమాన ప్రయాణం కూడా ఉచితంగా చేయించాడని చెప్పారు. ఈ ఏడాది కూడా జిల్లా స్థాయిలో ఉత్తమ

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డొక్కా సీతమ్మ నిత్యాన్నదాన నిలయ విజ్ఞాన విహార యాత్ర తూర్పు గోదావరి జిల్లా లోని లంకల గన్నవరం కు తీసుకెళ్తానని ప్రకటించాడని వారు కొనియాడారు. నిస్వార్థంతో సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆయనపై ఇటువల గ్రామానికి చెందిన కొందరు స్వార్థపరులు ఫిర్యాదు చేయడంతో అధికారులు కూడా ఎంక్వయిరీ చేయగా తప్పుడు ఫిర్యాదుగా తేల్చి చెప్తారన్నారు. అయినప్పటికీ ఆయనపై కక్ష కట్టిన వారు కొన్ని పత్రికల్లో తప్పుడు రాతలు రాయిస్తూ మళ్లీ రియంక్వైరీ చేయాలంటూ అధికారులపై ఒత్తిడి తేవడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. కావున నాగేంద్ర పై తప్పుడు ఫిర్యాదులు చేయడంతో పాటు చియ్యేడు పాఠశాల ప్రతిష్టను దిగజారుస్తున్న ఆ వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా వారు కలెక్టర్ ను డిమాండ్ చేశారు. నిజాయితీ గల ఉపాధ్యాయుడు నాగేంద్రకు గ్రామస్తులంతా అండగా ఉన్నామని ఆయనపై లేనిపోని ఆరోపణలు చేసే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మండలంలో పకడ్బందీగా టెన్త్ పరీక్షలు

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన తహశీల్దార్ బ్రహ్మయ్య,ఎంఈఓ నరసింహారాజు

శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలకు 568 విద్యార్థులు హాజరయ్యారు.ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు.టెన్త్ క్లాస్ పరీక్షా కేంద్రాలను శింగనమల మండల తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య, ఎంఈఓ నరసింహారాజు తనిఖీ చేశారు. ఈసందర్భంగా తహశీల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ టెన్త్ పరీక్షలకు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలన్ని సిద్ధంగా వుంచినట్లు తెలియజేశారు. విద్యార్థుల కోసం శింగనమల మండల కేంద్రంలో మూడు పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఎంఈఓ నరసింహారాజు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 293 మంది విద్యార్థులలో 292 మంది హాజరయ్యారని,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 137 మంది విద్యార్థులు, కేజీబీవీ పాఠశాలలో 140 మంది విద్యార్థులలో 139 మంది హాజరైనట్లు తెలియజేశారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందో బస్తు ఎర్పాటు చేసినట్లు తెలియజేశారు. టెన్త్ విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచామని తెలియజేశారు.

రీ సర్వే పగడ్బందీగా నిర్వహించాలి తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య

శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రీ సర్వే కార్యక్రమం పగడ్బందీగా నిర్వహించాలని రెవెన్యూ అధికారులకు,గ్రామ సర్వే అధికారులకు శింగనమల మండల తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య తెలియజేశారు.శింగనమల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో రీ సర్వే అధికారులు, రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పెద్దమట్లగొంధి పంచాయతీలో రీ సర్వే కార్యక్రమం జరుగుతోందని తెలియజేశారు.అలాగే కొరివిపల్లి,వెస్ట్ నరసాపురం రెవెన్యూ గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించిన అనంతరం రీ సర్వే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలియజేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలను వెను వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ స్టీఫెన్ వరుణ్ కుమార్ , రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ పునీత్ బాబు,సీనియర్ అసిస్టెంట్ వెంకట్రామిరెడ్డి,శింగనమల వీఆర్వో తాతయ్య, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డా.పునీత్ రాజ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన రాయదుర్గం ఈడిగ సంఘం

రాయదుర్గం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలోని ఈడిగ సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ సినీ నటుడు, సేవా గుణం కలిగిన మహానుభావుడు పునీత్ రాజ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్ మరియు ఫ్రూట్స్ పంపిణీ చేయగా, అలాగే అన్న క్యాంటీన్‌లో 300 మందికి ఉచిత అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈడిగ సంఘం నాయకులు మాట్లాడుతూ పునీత్ రాజ్ కుమార్ లాంటి గొప్ప వ్యక్తి ఈ లోకంలో లేకపోవడం బాధాకరమని, ఆయన జీవితకాలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, ఆయన చూపిన మార్గంలో నడవాలని నిర్ణయించుకున్నామని, అందుకే రాయదుర్గం పట్టణంలో ఈ సేవా కార్యక్రమాలను ప్రారంభించామని పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో పునీత్ రాజ్ కుమార్ పేరిట ఓ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడిగ సంఘం అధ్యక్షుడు కేబీ అశోక్, మర్రి స్వామి, గంగాధర, ఈడిగ మారుతి, అంజి, సిద్ధప్ప, నీలకంఠ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖలో కారుణ్య నియామకం

నియామక పత్రం అందజేసిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, చేతుల మీదుగా కారుణ్య నియామకం కింద ఒకరికి ఉద్యోగ నియామక పత్రం అందజేశారు.ఉరవకొండ మండలం వై.రాంపురం గ్రామానికి చెందిన ఎస్సి కులానికి చెందిన హెచ్. యల్లన్నను 20.06.2021 తేదీన ఎస్సీ,ఎస్టీయేతర వర్గానికి చెందిన వ్యక్తి హత్య చేయగా, అనంతపురం-1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. పై వాటిని దృష్టిలో ఉంచుకుని మరియు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జీవో నెం. 95, సాంఘిక సంక్షేమ శాఖలో 29.08.2016 ప్రకారం హెచ్. నవీన్ తండ్రి హెచ్.ఎల్లన్నకు అనంతపురం జిల్లా చాబాలాలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర హాస్టల్ కు కుక్‌గా నియమించారు. ఇందుకు సంబంధించి సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ చేతులమీదుగా కారుణ్య నియామక పత్రాన్ని హెచ్. నవీన్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి రాధిక, సూపరింటెండెంట్ వెంకట లక్ష్మీ, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యల్లన్న, మాదిగ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నగేష్, జిల్లా అధ్యక్షులు శివశంకర్, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్ పాల్గొన్నారు.

పదవీ విరమణ చేస్తున్న కోటేశ్వరమ్మకు సత్కారం చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సహచర ఎమ్మెల్యేలు...

రామగిరి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యాలయంలో సబార్డి నేట్‌గా పనిచేస్తున్న పి కోటేశ్వరమ్మ ఏప్రిల్ నెల 30వ తేదీన పదవీ విరమ ణ చేస్తున్న సందర్భంగా శాసనసభ కార్యాలయంలో సహచర మహిళా శాసనసభ్యులతో కలసి ఎమ్మెల్యే ఫలితాల సునీతమ్మ ఆమెకు కొత్త దుస్తులు అందించి, శాలువాలతో సత్కరించారు. అనంతరం తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ పెళ్లిరోజు సందర్భంగా మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి సహచర మహిళా శాసనసభ్యులతో పాటు ఆశీర్వదించి అభినందించారు.

స్వచ్ఛ భారత్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

–సిఐటియు నాయకులు

ధర్మవరం మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న కంటెంట్ ఆయాలు, స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఆర్డీవో మహేష్ కు వినతిపత్రాన్ని సిఐటియు నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ. ఎస్ వెంకటేష్, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, సిఐటియు మండల కన్వీనర్ జె వి రమణ, సీనియర్ నాయకులు ఎస్టేట్ భాష,, కో కన్వీనర్ టీ అయూబ్ ఖాన్, మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న కంటెంట్ ఆయాలకు కేవలం 4000 రూపాయలతో గౌరవ వేతనం ఇస్తూ, స్వచ్ఛభారత్ కార్మికులకు కేవలం 6000 రూపాయలు ఇస్తూ కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటూ పని భారం పెంచుతున్నారని, పెరుగుతున్న నిత్యవసరస్థుల ధరలకు అనుగుణంగా వారికి జీతభత్యాలు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బాధ్యత కలదని తెలిపారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, వారి వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం 300 మంది విద్యార్థులకు ఒక ఆయాను కేటాయించడం చాలా బాధాకరమని, 50 మంది పిల్లలకు ఒక ఆయాని కేటాయించాలని ,ఆ విధంగా కార్మికుల సంఖ్యను పెంచాలని గ్రీవెన్స్ డే సందర్భంగా ఆర్డీవోకు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్ ఆదినారాయణ, ఎస్ హైదర్ వలీ, చౌడమ్మ, జయమ్మ, వరలక్ష్మి, అంజనమ్మ, లక్ష్మీదేవి, వాణి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ధర్మవరం మేజర్ న్యూస్:ధర్మవరం పట్టణంలోని 34 వార్డు రాజేంద్రనగర్ లో నివాసముంటున్న మంగళ లక్ష్మీనారాయణ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సమాచారం అందుకున్న మదీనా మజీద్ కమిటీ, మదీనా వెల్ఫేర్ కమిటీ వారు నాగూరు హుస్సేన్ ఆధ్వర్యంలో రూ.10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... అనారోగ్యంతో బాధపడుతున్న ఈ కుటుంబానికి తమ వంతుగా సహాయాన్ని ఇవ్వడం మాకెంతో సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. కుటుంబ సభ్యులు మదీనా కమిటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదీనా మజీద్ ముత్తు వల్లి నాగూర్ హుస్సేన్, అల్తాఫ్, అయూబ్ ఖాన్, టింకర్ ఖాజా, సలీం ఖాన్, అబ్దుల్ అజిత్, ఇలాహిచాంద్ బాషా, అమీర్ ఖాన్, ఇనాయత్తుల్ల, షేక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

30 ఏళ్లుగా నిరీక్షిస్తున్నా.. పాసు పుస్తకం మంజూరు చేయించండి..

పుట్టపర్తి.మేజర్ న్యూస్: తాను సాగు చేసుకుంటున్న భూములకు పాసుపుస్తకం మంజూరు చేయాలని, ఓ రైతు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుములపల్లికి చెందిన రైతు చిమిరాల జగన్నాథ్ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ ను కలిసి తన సమస్యను విన్నవించుకున్నారు. తనకు పుట్టపర్తి పొలంలోని సర్వే నెంబర్ 295-1లో 32 సెంట్లు పైకి 11 సెంట్లు, సర్వే నంబర్ 296-3 లో 34 సెంట్లు పైకి 12 సెంట్లు, సర్వే నంబర్ 296-7 లో 30సెంట్లు పైకి 10 సెంట్లు, మొత్తం మూడు సర్వే నెంబర్లలో కలిపి 33 సెంట్లు భూమి కలదని కలెక్టర్ కు తెలిపారు. తనకు ఈ భూములకు సంబంధించిన రికార్డులు మొత్తం తన వద్ద ఉన్నాయని, రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు, లింకు డాక్యుమెంట్లు పూర్తి హక్కులు తనకే ఉన్నట్లు పేర్కొన్నారు. వీటిని తీసుకెళ్లి రెవిన్యూ అధికారులకు చూపించిన ఎటువంటి స్పందన లేదని వాపోయారు. రెవిన్యూ అధికారుల చుట్టూ తిరిగి తిరిగి తనే వృద్ధాప్యంలోకే చేరుకున్నాను కాని, తన సమస్య మాత్రం పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 30 సంవత్సరాల నుంచి రెవిన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నానని వాపోయారు. భూమిని సర్వే చేయించి తనకు పాసు పుస్తకం మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చేతన్ ను కోరారు. దీనికి స్పందించిన కలెక్టర్ ఆర్డిఓ సువర్ణకు తక్షణమే సమస్యను పరిష్కరించమని ఆదేశించారు.

గ్రామాల్లో లోపించిన పారిశుధ్యం..

- చిన్న పిల్లల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న అధికారులు, సర్పంచులు
- పల్లెల్లో పర్యటించని స్పెషల్ ఆఫీసర్లు – గ్రామాల్లో పారుతున్న మురుగునీరు
- సెల్ ఫోన్లో కెమెరా క్లారిటీ చూసుకోవటానికి ఫోటోల్లో ఫోజులకు పరిమితమా?
- రాత్రి పగలు తేడా లేకుండా చిన్నపిల్లల్లో పలు ఆరోగ్య సమస్యలు

పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఉర్దు స్కూల్ పక్కన డ్రైనేజ్లో చెత్త ప్లాస్టిక్ కుప్పలతో పేరుకుపోయింది . ఆ చెత్తను అక్కడ నుంచి తరలించ కుండా పేరుకుపోయిన చెట్టకు నిప్పు పెట్టారు చుట్టుపక్కల ఉన్న కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశారు హిందూపురం నుంచి మడకశిర వెళ్లే రహదారి అది . ఎంతోమంది ప్రయాణికులు ఆ రోడ్డుమీద ద్విచక్ర వాహనాలు ఆటోలు కాలినడకన ప్రజలు ప్రయాణి స్తుంటారు వాటిని తొలగించడానికి కార్మికులకు పరిగి పంచాయతీ కార్యదర్శి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. ఆ పొగ వాహనాలకు దారి కనిపించకుండా పొగతో కమ్మేసింది ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ చెత్త కుప్పలు, నీరు నిల్వ ఉండడం వల్ల అపరశుభ్రతతో ఇండ్లలోకి దోమలు, ఈగలు పెరిగి అనారోగ్యం పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం ధనాపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది స్పెషల్ ఆఫీసర్లు పట్టించుకోకపోవడంతో ఎస్సీ కాలనీలో చాలా సమస్యలు తిష్ట వేశాయి. పరిసరాలు పరిశుభ్రత లోపంతో దోమలు పెరగడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి కలుషిత నీరు కలుషిత గాలి వల్ల దగ్గు డెంగ్యూ టైఫాయిడ్ వైరల్ ఫీవర్ కేసులు ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లల ఆరోగ్యం పై ప్రభావం చూపుతున్నాయి. పట్టణ ప్రైవేట్ హాస్పిటల్స్ చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది డ్రైనేజీల్లో పెరిగిపోయిన చెత్తాచెదారం సరిగా శుభ్రం చేయలేకపోవడం మురికి నీరు నిల్వ ఉండి దోమలు ఉత్పత్తి కేంద్రాలుగా తయారయ్యాయి దోమలు నివారణ ముందు పిచికారి చేసేవారు ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు మురికి నీరు నిల్వ ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లడం పూర్తిగానే మానేశారు ధనాపురం హైస్కూల్లో పైప్ లైన్ లీకేజీ వాటర్ లో కలవడం తాగునీరు కలుషితం అవుతున్న అధికారులు

పట్టించుకోవడం లేదు వార్తలు ప్రచురితమైనప్పుడు ఫోటోపోసులు ఇవ్వడం ఒకరి తర్వాత ఇంకొకరు స్కూల్లో రావడం వారి కన్నా మంచి ఫోటోలు తీసుకోవడం వెళ్ళిపోవడం సమస్యలు మాత్రం అలానే దర్శనమిస్తున్నాయి ఇలాంటి చేతగాని అధికారులు ప్రజాప్రతినిధులు ఉన్నంతవరకు కాలయాపన చేస్తూ ప్రజల ఆరోగ్యం ఏమైపోతే మాకేమి అనుకునే స్థాయికి పడిపోవడం చాలా బాధాకరం అని ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ నిర్వహించాలన్న ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే ఆయా గ్రామ సచివాలయాల వద్ద అధికారులు గ్రామ సచివాలయ ఉద్యోగులందరూ సంయుక్తంగా బారీ ర్యాలీలు మానవహారాలు నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర ఆవశ్యకతను వివరించే కార్యక్రమం టీవీలో జబర్దస్త్ షోల ఉంది తప్ప. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నట్లు రకరకాలుగా ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యల మీద జిల్లా కలెక్టర్ గారు దృష్టి సారించి ప్రజల ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ప్రభుత్వం ఏపీఐఐసీ ద్వారా

ఎస్సీ జెడ్ పేరుతో భూముల సేకరణ ఆపాలి

- తహసిల్దార్ కరుణాకర్ కు వినతి పత్రం అందజేసిన రైతులు

మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గౌడనహళ్ళి గ్రామ పంచాయతీ పరిధిలోని తురకవాండ్లపల్లి, జమ్మాని పల్లి , అదేవిధంగా చందకచర్ల పంచాయతీ పరిధిలోని మరువ పల్లి గ్రామా ల కు చెందిన ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ రైతులు వ్యవసాయం చేస్తున్న భూముల ను ప్రస్తుతం పరిశ్రమల ఏర్పాటుకు అధికారులు సేకరించడం పై ఆయా ఆయా గ్రామాల రైతులు మండిపడ్డారు. స్థానిక పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం రైతులు ప్రభుత్వం ఎస్సీ జెడ్ పేరుతో సేకరిస్తున్న రైతుల భూములను వెంటనే ఆపి, రైతులకి తిరిగి ఆ భూములను కేటాయించాలని వివరిస్తూ, తాసిల్దార్ కరుణాకర్ కు రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ,. పైన తెలిపిన గ్రామాలకు చెందిన రైతులందరూ వ్యవసాయ చేస్తూ జీవనాలు సాగిస్తున్నారన్నారు. .ప్రస్తుతం రైతులు వ్యవసాయం చేస్తున్న దాదాపు 2000 ఎకరాలు ఎస్సీ జెడ్ పేరుతో భూములను అధికారులు సేకరించే ప్రయత్నం చేస్తున్నారని వారు తెలిపారు. రైతుల కష్టాలను అర్థం చేసుకొని ప్రభుత్వం పున పరిశీలన చేసుకుని విరమించు కోవాలన్నారు. భూములను సాగు చేస్తున్న రైతులు పేద మధ్యతరగతి కుటుంబాలకి చెందిన వారిని వ్యవసాయంపై వారు ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ఈ చిన్న

సన్న కారు రైతులకు భూములను తప్పిస్తే, వారికి మరెక్కడా భూములు లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రభుత్వం భూముల సేకరణ ఆలోచనను పునః పరిశీలన చేసుకుని ఆ భూములను తిరిగి రైతులకు కేటాయించాలని ప్రభుత్వానికి వారు విన్నవించారు. ప్రభుత్వం భూముల కొనుగోలును వెంటనే నిలుపుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వారు విన్నవించారు.. ఈ కార్యక్రమంలో గౌడనహళ్ళి పంచాయతీ సర్పంచ్ పుట్టమ్మ హనుమంతరాయప్ప,చిన్న సన్న కారు రైతులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రైతులు, వ్యవసాయ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీరుస్తున్న నిత్య సురభి...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో పేదల ఆకలి తీర్చడం మహాద్భాగ్యమని ట్రస్ట్ చైర్పర్సన్ నిర్మల మురళి అన్నారు. సోమవారం అనంతపురం సర్వజన ఆస్పత్రి వద్ద, అలాగే అంబేద్కర్ భవన్ వద్దనున్న గురు సదన్ ఆశ్రమంలో విద్యార్థులకు ట్రస్ట్ సభ్యులు నూతనపాటీ కిరణ్ కుమార్ అన్న చిరంజీవి వర్ధంతి సందర్భంగా అన్నదానం చేసినట్లు తెలిపారు. దాదాపు 150 మందికి పైగా భోజన వసతి కల్పించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు లావణ్య, రామకృష్ణ, విశ్వనాథ్, సుబ్రహ్మణ్యం, నబి రసూల్, కిష్టప్ప, లక్ష్మీనారాయణ, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం సేకరిస్తున్న రైతుల భూములను ఆపాలి

– జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మానిపల్లి నరసింహమూర్తి

మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గౌడనహళ్ళి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న, తురకవాండ్లపల్లి, జమ్మానిపల్లి , అదేవిధంగా చందకచెర్ల పంచాయతీ మరువపల్లి గ్రామా ల కు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రైతులు వ్యవసాయం చేస్తున్న భూముల ను ప్రస్తుతం పరిశ్రమల ఏర్పాటుకు సేకరించడం ఆపాలని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జిమ్మానిపల్లి నరసింహమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. పైన తెలిపిన గ్రామాల రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవనాలు సాగిస్తున్నారన్నారు .ప్రస్తుతం వ్యవసాయం చేస్తున్న దాదాపు 2000 ఎకరాలు ఎస్సీ జెడ్ పేరుతో భూములను అధికారులు సేకరించే ప్రయత్నం చేస్తున్నారు. రైతుల కష్టాలను అర్థం చేసుకొని ప్రభుత్వం పునఃపరిశీలన చేసుకుని విరమించుకుంటే రైతులు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లడం తప్పతుందన్నారు.. రైతులందరూ పేద మధ్యతరగతి కుటుంబాలు చెందినటువంటి వారని ఈ భూములు తప్పిస్తే మరెక్కడ వారికి భూములు లేవన్నారు. కావున ప్రభుత్వం భూముల సేకరణ ఆలోచనను విరమించుకుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శిని, జిల్లా కార్యదర్శిని కించపరిచిన వ్యక్తిని అరెస్టు చేయాలి – సిపిఐ నాయకులు

గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలో భారత్ కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ పెనుగొండ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, గోరంట్ల మండల కార్యదర్శి సుధాకర్, సహాయ కార్యదర్శులు సిపిఐ సభ్యులు గోరంట్ల మండల సిఐకు ఫిర్యాదు చేయడం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అముడుగూరు మండలం తనకంటివారిపల్లికి చెందిన పసుపులేటూ రమేష్ బాబు అనే వ్యక్తి సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శిని జిల్లా కార్యదర్శిని పార్టీ సభ్యులని సిపిఐ పార్టీని కించపరిచి మాట్లాడడం జరిగినది. సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల కోసం పోరాడే పార్టీ ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆ పార్టీకి ప్రజల కోసం వ్యతిరేకించి ఉద్యమాలు నడిపే పార్టీ సిపిఐ పార్టీ ఈ రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐని కించపరిచే మాట్లాడుతుంటే పార్టీ శ్రేణులకు ఉడికిపోతా ఉంది కాబట్టి అనుచుతేగా మాట్లాడిన వ్యక్తి పై ఎఫ్ఐఆర్ కట్టి తక్షణమే అరెస్టు చేయాలని గోరంట్ల మండల సిఐకు ఫిర్యాధు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో సభ్యులు రామకృష్ణ వెంకటేష్ నార్సింపల్లి కృష్ణప్ప మహేష్ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద దళితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని పామిడి మండలం గులిమి కొండ్ల కొట్టాలులో ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సోమవారం అనంతపురము కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్ఎస్) జిల్లా అధ్యక్షులు కొయ్యలదిన్నె చలపతి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా చలపతి మాట్లాడుతూ గులిమికొండ్ల కొట్టాలులో గ్రామంలోని అనేక మంది దళితులకు ఇళ్లు నిర్మించుకోవడానికి స్థలాలు లేవని, ఎస్సీ కాలనీకి చెందిన స్థలంలోనే ఇతర కులాల వారు ఇళ్లు నిర్మించుకున్నారని, ఈ విషయానిన్ని రెవిన్యూ అధికారులకు తెలియజేశామన్నారు.ఇళ్ల స్థలాలు లేని దళితులకు మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించాలని జిల్లా అధికారులను చలపతి కోరారు.

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాలల నూతన అధ్యక్షులుగా భక్తవత్సలం ఎంపిక

గోరంట్ల, మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలో గల 69 ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్య కమిటీ స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ కళాశాలల యాజమాన్య సభ్యులు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను సవివరముగా చర్చించడం జరిగింది. తదనంతరం జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులుగా పెద్దరాసు భక్తవత్సలం, ఉపాధ్యకులుగా కేబి చౌదరిని, సెక్రటరీగా మంచి శివశంకర్ ను, జాయింట్ సెక్రటరీగా వేణుగోపాల్ ను, కోశాధికారిగా సత్యనారాయణ ను, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ వనజ, డాక్టర్ బసయ్య, రాములను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుపటి కమిటీ సెక్రటరీ రిజ్వన్ భాషా మరియు కొత్త కమిటీ సభ్యులను సన్మాయించడం జరిగింది. వివిధ కళాశాలల యాజమాన్య సభ్యులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు నెలలు తరబడి బిల్లులు అందకపోతే కుటుంబాలను ఎలా పోషించుకుంటారని, పెండింగ్ బిల్లుల నగదును వెంటనే విడుదల చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు టి రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం వారు అనంతపురం రూరల్ మండలం ఇటుకలపల్లి, చిన్న కుంట గ్రామాలలో కూలీలు చేస్తున్న ఉపాధి ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బాలరం గయ్య, టి రామాంజనేయులు మాట్లాడుతూ ఇటుకులపల్లి,, చిన్న కుంట గ్రామాల నుండి ఉపాదిహామీ పనులకు ఆరువారాల నుంచి పోతున్నకూలీలకు ఇంతవరకు ఒక్క రూపాయి కూడా బిల్లులు రాలేదని, ఆరువారాల పని చేసిన ఉపాధి కూలీలకు బిల్లులు పడకుంటే వాళ్లు కుటుంబ జీవన ఎలా ఎలా కొనసాగించాలని ప్రభుత్వాలను ప్రశ్నించారు. పని చేసిన 15 రోజులలోగా బిల్లులు చెల్లించక పోతే పరిహారం ఇవ్వాలని చట్టం చెబుతున్న పక్కదారి పట్టిస్తున్నారని, ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు,గడ్డపారలు గంపలు తాగునీరు, రవాణా చార్జీలు, గడ్డపార పదునకు వంద రూపా యలు గంప కు పది రూపాయలు మౌలిక వసతులు కల్పించాలని అధికారులను వారు డిమాండ్ చేశారు. ఎండాకాలం నేలలు గట్టిగా ఉండటం వల్ల ప్రభుత్వం చెప్పిన ప్రకారం కూలి పడలేదని అందుకోసం కూలీలకు అనుకూలమైన పనులు కల్పించి రోజు కూలి రూ.400లు వచ్చే విధంగా అధికారులు చూడాలని విజ్ఞప్తి చేశారు.

మొదటి నుండి ఉపాధి పనులకు వెళుతున్న కూలీల జాబు కారులను కూడా రద్దు చేశారని, వీటిని రికార్డులలో నమోదు చేయాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించును ఫలితం లేదని మహిళా కూలీలు నాయకులతో వాపోయారు. గ్రామంలో ఉగాది పండుగ సమయంలో ఒక పక్కన బిల్లులు రాక ,తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న ఆరువారాల ఉపాధి బిల్లులు పనిముట్లు సౌకర్యాలు గ్రామంలో ఉన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని లేనిచో ఆందోళన చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె నారాయణస్వామి, భవాని కుల్లాయమ్మ,ఇటుక నల్లమ్మ,నాగేంద్ర, ఆదినారాయణ,శివ నాయక్,జామ్లి నాయక్ పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి రూ.3వేలు వెంటనే ఇవ్వాలి : ఏఐవైఎఫ్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎన్నికల హామీ మేరకు కూటమి ప్రభుత్వం డిగ్రీ పూర్తి చేసుకున్న నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.3వేలు వెంటనే ఇవ్వాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) సోమవారం అనంతపురము కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు నాయకులు వినతిపత్రం అందచేశారు. జిల్లా అధ్యక్షులు కోట్రేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని స్వయంగా ఎన్నికల ముందు కూటమి నాయకులు ఎన్నికల ప్రచారంలో నిరుద్యోగ భృతి రూ.3000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి 8 నెలలు కావాస్తున్నా, 18 క్యాబినెట్ సమావేశాలు పూర్తయిన ఇవ్వకపోవడం నిరుద్యోగులను దగా చేయడమేనని విమర్శించారు. 25వేల పోస్టులతో మెగా డిఎస్సీ ప్రకటించాలని, ఎస్జీటీ పోస్టులు 180 నుంచి 1000కు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు కార్యదర్శులు దేవా, ధనుంజయ్, జిల్లా కోశాధికారి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు రాంబాబు, నాగయ్య, అభి తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో దాహార్తికి గుక్కెడు నీరు అమృత ప్రాయం

– సీఐ శివ రాముడు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : వేసవిలో దాహార్తికి గుక్కెడు నీరు అమృత ప్రాయ మని, మానవ సేవే... మాధవసేవ అనే నానుడిని నిజం చేస్తూ ప్రజల రద్దీగా ఉండే బస్సు యాత్ర ప్రాంతంలో, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని పట్టణ సీఐ శివ రాముడు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని బస్సు షెల్టర్ వద్ద మండల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం, వేసవిలో రాకపోకలు సాగించే ప్రయాణికులు, నిత్యవసరాల కోసం వచ్చి ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం వారికి సమాజం పట్ల ఉన్న బాధ్యత ను చాటుతోందన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక బాధ్యతగా ప్రజలకు సేవలు అందించడానికి ఈ కార్యక్రమం స్ఫూర్తి గా నిలుస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల చైర్మన్లు పివి నాయుడు, సింగారెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మీకుల సమస్యలు పరిష్కరించకపోతే నమ్మెబాట

– సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున డిమాండ్

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్య, ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు సంవత్సరాల తరబడి పెండింగులో ఉన్నాయని, వాటిని పరిష్కరించకపోతే సమ్మెబాట పడతామని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బి. మల్లికార్జున డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిష్కారాన్ని కోరుతూ సోమవారం తెల్లవారుఝామున పాత మున్సిపల్ కార్యాలయం ముందు అరగంట పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా పరిష్కారం చేయలేక పోయారని ఆరోపించారు. సమస్యల పరిష్కారం పట్ల మున్సిపల్ ఆర్.డీ. ఒకమాట, మున్సిపల్ కమీషనర్ ఒక మాట చెబుతూ కాలయాపన చేస్తున్నారే గాని పరిష్కరించడం లేదని విమర్శించారు. అలాగే విధుల్లో ఉంటూ మృతి చెందిన మున్సిపల్ కార్మీకుల కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించడంలో కూడా అలసత్వం ప్రదర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న పట్టణ జనాభాకనుగుణంగా కార్మీకుల సంఖ్యను పెంచమన్నా పెంచడం లేదని ఆరోపించారు. ఉన్న వారితోనే వెట్టి చాకిరి చేయించడం దుర్మార్గమని మండిపడ్డారు. కార్మీకులపై పనిభారం పెరిగినందున చాలామంది కార్మికులు అనారోగ్యం బరిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కార్మీకులకు ఇవ్వాల్సిన పనిముట్లు కూడా ఇవ్వకపోతే పారిశు ద్యపనులు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి స్థానికంగా మున్సిపల్ కార్మీకులకు ఉన్న సమస్యలను పరిష్కరించే దేశగా అధికారులు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో సమ్మెబాట పట్టాల్సి వస్తుందని, తద్వారా ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై మున్సిపల్ అధికార యంత్రాంగమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

డిమాండ్ల పరిష్కారాన్ని కోరుతూ పాతు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కార్మికులు

పరిమితికి మించి ఆటోల్లో తరలిస్తే చర్యలు

జిల్లా వ్యాప్తంగా ఆటో డ్రైవర్లతో సమావేశం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులను సురక్షితంగా గమ్యం చేర్చే విషయమై జిల్లా వ్యాప్తంగా ఆటో డ్రైవర్లకు పోలీసుల కౌన్సెలింగ్ చేపట్టారు. ఆటో నడిపే ప్రతి ఒక్కరు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ప్రమాద బీమా కలిగి ఉండాలి. రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలు ఆపి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకూడదు ప్రయాణికులను ఎక్కించుకునేటప్పుడు.. దించేటప్పుడు రోడ్డుకు పూర్తిగా పక్కకు వెళ్లి ఆపాలి అని తెలిపారు. పరిమితికి మించి విద్యార్థులను లేదా ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకోరాదు. ఆటోలో ప్రయాణించే వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి అని తెలిపారు.

నాటుసారా అనర్థాలపై విస్తృత ప్రచారం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎక్సైజ్ శాఖ ద్వారా చేపట్టిన సారా 2.0 పై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ సూపరెండెంట్ గోవింద నాయక్ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని బాలేపల్లి తండాలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ నాటు సారా ప్రాణాలు హరించివేస్తుంది. నాటు సారా తయారీ, విక్రయం సేవించడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కళాజాత బృందం చేత నాటుసారా వలన కలిగే అనర్థాలపై చైతన్య కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నాటు సారా నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. తనకల్లు ఎక్సైంజ్ సీఐ మారుతీ రావు, ఎక్సైంజ్ ఎస్సై జిలాని భాష, ఎస్సై మక్బూల్ భాష, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, సర్పంచ్ సోనాలమ్మ, హైటెక్ రమణ, గ్రామ పెద్దలు, సోమ్లా నాయక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వాడ లో హిందీ మాధ్యమ పాఠశాల ఏర్పాటు చేయండి

- కార్మిక సంఘాలు

హిందూపురం మేజర్ న్యూస్:-రూరల్ మండల పరిధిలోని తూమకుంట, గొల్లపురం పారిశ్రామిక వాడల్లో దాదాపు 20 స్టీలు పరిశ్రమలు ఉన్నాయి. ఇందులో ఎక్కువగా బీహార్, యుపి, ఎంపీ రాష్ట్రాల నుండి వచ్చిన వారు ఉన్నారు. ఈ వలస కార్మికులకు చెందినటువంటి దాదాపు 150 మందికి పైగా చిన్న పిల్లలు ఇక్కడ తెలుగు చదువు కో లేక, హిందీ పాఠశాల సౌలభ్యం లేకపోవడంతో పిల్లల జీవితాలు అంధకారంలోకి నెట్టే అవకాశం ఉంది. నేటి బాలురే రేపటి పౌరులు కావున వలస కార్మికుల పిల్లలకు ప్రత్యేకంగా హిందీ మాధ్యమ పాఠశాల ఏర్పాటు చేయాలని నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు కి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టి పల్లి వినోద్ కుమార్, తుమకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం అధ్యక్షుడు రవికుమార్, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, ఏఐటియుసి ఆటో యూనియన్ తాలూకా అధ్యక్షులు సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

చెరువులు పరిరక్షించాలని తహశీల్దార్‌కు వినతి

నంబులపూలకుంట, మేజర్ న్యూస్: మండల పరిధిలోని వివిధ చెరువులు పరిరక్షించాలని మండల సిపిఐ నాయకులు తహసీల్దార్ దేవేంద్ర నాయక్ కు వినతి పత్రం అందజేశారు.మండల కేంద్రానికి కూతవేటు దూరంలో వున్న దేవర చెరువు కబ్జాకు గురైంది. అంతే కాకుండా మండల పరిధిలోని పెద్ద చెరువు, ధనియానిచెరువు మొదలగు అన్ని చెరువులు కబ్జాదారుల కబంధ హస్తాల నుంచి కాపాడాలని సిపిఐ మండల కార్యదర్శి రమణ సోమవారం ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమంలో తహసీల్దార్ దేవేంద్ర నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా దేవర చెరువు కి సంబంధించిన సర్వే నంబర్ 580లో 61 ఎకరాల 58 సెంట్లు భూమి విస్తీర్ణం కలిగి ఉన్నట్లు రికార్డులు పేర్కొంటున్నాయని, కాని క్షేత్ర స్థాయిలో చెరువు విస్తీర్ణం సగానికి సగం పైగా కబ్జా చేసు కుని ఆక్రమించుకున్నారని తెలిపారు. కబ్జా దారుల నుంచి భూములు పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం భావ్యం కాదని, చెరువుల కు సంబంధించిన భూముల సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేసి కబ్జాదారుల నుండి చెరువు భూముల

ను కాపాడవలసిందిగా రైతుల పక్షాన సిపిఐ పార్టీ గా డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో అనుబంధ పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు,రాస్తారోకోలు చేసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ఉప కార్యదర్శి గంగులప్ప, జిల్లా మహిళా గౌరవ కార్యదర్శి ఆదిలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌లో అర్జీలు స్వీకరించిన తహశీల్దార్

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం తాసిల్దార్ షాబుద్దీన్ గ్రీవెన్స్ నిర్వహించారు మండల పరిధిలోని రైతులు అర్జీలు సమర్పించారు తంగం గంగమ్మ భర్త చనిపోయి రెండు సంవత్సరాలు అయింది 1బీ 649 అగ్రహారం పొలంలో భర్త భూమి తనకు మార్చాలని ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు అదేవిధంగా పాముదుర్తి సంబంధించిన గంగప్ప అనే రైతు 1బి 1554 సర్వే నంబర్649 లో 5 ఎకరాల పొలం ఉన్నందున పొలానికి రహదారి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నానని పొలం కు దారి చూపించి సమస్య పరిష్కరించాలని ఎమ్మార్వో షాబుద్దీన్ కి వినతి పత్రం అందజేశారు. మండలం నలుమూల నుండి విచ్చేసిన గ్రీవెన్స్ లో అర్జీలు ఇచ్చిన ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తాసిల్దార్ ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నరసింహులు వీఆర్వోలు వీఆర్ఏలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

వచ్చిన పిటీషన్లకు చట్టపరిధిలో న్యాయం చేయండి : ఎస్పీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన పిటీషనర్లకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు

పీడియాట్రిక్ సర్జరీ విభాగం ప్రారంభం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సోమవారం మధ్యాహ్నం ప్రత్యేకంగా పీడియాట్రిక్ సర్జరీ విభాగాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు ప్రారంభించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇప్పటికే న్యూరో సర్జరీ విభాగం ద్వారా పెద్ద ఎత్తున పేద ప్రజలకు ఎంతో ఉన్నతమైన ఉత్తమమైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. అదేవిధంగా కార్డియాక్ విభాగం ద్వారా పేదల గుండెల శస్త్ర చికిత్సలను చేసి వారికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పీడియాట్రిక్ సర్జరీ విభాగాన్ని ఏర్పాటు చేసి చిన్నారులకు మెరుగైన వైద్య సేవలను అందించడమే ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తామని వారు తెలియజేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పరిధిలో పెద్ద ఎత్తున వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా అనేక విభాగాలను అందుబాటులోకి తేవడమే కాకుండా వైద్య సిబ్బందిని పెద్ద ఎత్తున కేటాయించి మరిన్ని మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు.

సైకిల్ పంపిణీ

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రం లోని ఇప్పేరు ఎంపీ యుపి ఎస్ పాఠశాలలో సోమవారం 15 మంది నాగిరెడ్డిపల్లి అంతరంగ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎంఈఓ 2 సాయి కృష్ణ మాట్లాడుతూ నాగిరెడ్డిపల్లి, అంతరంగ నుంచి తిప్పేరు పాఠశాలకు విద్యార్థులు రావాలంటే చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని, వీటిని దృష్టిలో పెట్టుకొని ఆర్ డి టి సంస్థ సహకారంతో 15 మంది విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేయడం సంతోషకరమని, ఈ సందర్భంగా ఆర్డీటి సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆర్డిటి సీఈవో, మండల విద్యాధికారి 2, సాయి కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

చెత్తకు నిప్పు..

– అగ్గితో కూడినమంటలు, పొగతో నిండిపోయిన వైనం..
– రామగిరి సబ్ స్టేషన్ కు తప్పిన పెను ప్రమాదం..?

రామగిరి మేజర్ న్యూస్: ఆకతాయిలు ఓ సబ్ స్టేషన్ వద్ద కూరు కుపోయిన చెత్తాచెదారానికి నిప్పు పెట్టడంతో అది కాస్త చుట్టూ వ్యాపించడంతో మంటలు రేగాయి. అయితే సకాలంలో విద్యుత్ సిబ్బంది అగ్ని ఆపేయడంలో తెగువ చూపడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన రామగిరి మండల కేంద్రమైన విద్యుత్ సబ్స్టేషన్ వద్ద సోమవారం చోటు చేసుకుంది. మండల కేంద్రమైన రామగిరి సబ్ స్టేషన్ చుట్టూ కంచె వేశారు. అక్కడ వర్షాకాలంలో పెరిగిన గడ్డితో పాటు చుట్టుపక్కల వాళ్ళు కూడా చెత్త చదారాన్ని పారవేయడంతో అది కాస్త ఎండి పోయింది. దీంతో కొందరు ఆకతాయిలు ఆ చెత్తాచెదారానికి నిప్పు పెట్టడంతో ఒక్కసారి గా మంటలు రేగి చుట్టుపక్కల పొగతో నిండిపోయింది. ఆందోళన పలువురులో నెలకొంది. మంటతో పాటు పొగ వల్ల విద్యుత్తు సర్వీస్ వైర్లు పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న విద్యుత్ లైన్మెన్ పరమేష్ తో పాటు సిబ్బంది సంఘటన జరిగిన ప్రాంతానికి చేరుకుని నిప్పును ఆర్పేయడంతో పెను ప్రమాదం తప్పిపోయింది. దీంతో స్థానికులతో పాటు విద్యుత్తు సిబ్బంది ఊపిరి పీల్చుకున్నాను. వేసవికాలం దృష్ట్యా ఆకతాయిలో గడ్డివాములు వ్యవసాయ తోటల వద్ద నొప్పి పెట్టే అవకాశం ఉందని వాటిపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.

బోగస్ పట్టాలు సృష్టించి ప్లంబర్ స్థలాలు నొక్కేశారు

– తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకుల నిరసన

ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవపురంలో 650-2 సర్వేనెంబరులో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని సీపీఐ నియోజక వర్గ ఇన్చార్జ్ ముసుగుమధు రెవిన్యూ అధికారులను డిమాండ్ చేశారు. సీపీఐ నియోజకవర్గకార్యదర్శి ముసుగుమధు ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు, ప్లంబర్స్ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు.ఈ నిరసనలో మసుగు మదు మాట్లాడుతూ...పట్టణంలోని పుట్టపర్తి ప్రదాన రహదారిలో 650-2 సర్వేనెంబరులో రూ.50కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని పేదల పేర్లు చెప్పుకుని ప్లంబర్స్ యూనియన్ నాయకులు కుమ్మక్కై ఆ భూమిని అర్హులైన ప్లంబర్లకు అందకుండా తమ బోగస్ పట్టాలు సృష్టించి ఆభూమిని అంతా నొక్కేశారన్నారు. వీరికి అప్పటి తాసిల్దార్ రమేష్ అవినీతి అక్రమాలకు పూర్తిగా సహకరించారన్నారు. 650-2 లో జరుగుతున్న నిర్మాణ పనులను ఆపేసి అందులో విచారణ జరిపి వాటిని రద్దు చేయాలన్నారు. ఈ ధర్నాలో సిపిఐ నాయకులు రవికు మార్, రమణ, పెద్దన్న, నాగభూషణ, నంబర్స్ గోవిందరాజు, తాజ్, సుబ్బయ్య, రామకృష్ణ, శ్రీరామ లీల, నాగరాజు, హరి, బాబావలి, మసూద్, రామాంజి, రమేష్ పాల్గొన్నారు.

హౌసింగ్ లబ్ధిదారులకు అదనపు సాయంపై అవగాహన

కదిరి రూరల్, మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో బిసి ఎస్సీ ఎస్టీ ఆదివాసీలు ఇళ్ల నిర్మాణం కోసం అదనపు సాయం అందజేస్తుం దని ఎంపీడీవో పోలప్ప తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు కదిరి రూరల్ మండలంలోని కుమ్మర వాండ్ల పల్లి పంచాయతీలో సున్నపు గుట్ట తండా లేఔట్ నందు ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ, సిబ్బంది పర్యటించారు. సందర్భంగా గృహ నిర్మాణ లబ్ధిదారులకు నాలుగు విడతల్లో అదనపు సాయం మంజూరు చేస్తోందని తెలియజేశారు. ఎస్సీ,బీసీలకు 50,000 చొప్పున, ఎస్టీలకు 75000, ఆదివాసీలకు లక్ష రూపాయలు చొప్పున అదనపు సాయం అందజేస్తున్నట్లు వివరించారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :అమడగూరు మండలం తిమిరికుంటపల్లికి చెందిన టెంపో డ్రైవర్ నరసింహులు (40) అనుమానాస్పద స్థితిలో మృతి చెందా డు. కదిరి కి చెందిన గంగా వాటర్ ప్లాంట్ లోని వాటర్ ప్యాకెట్లు సరఫరా చేస్తూ మార్గ మధ్యలో సున్నం పల్లి క్రాస్ వద్ద టెంపో ను రోడ్డు పక్క ఆపాడు. టెంపో పై ఉన్న వాటర్ ప్యాకెట్లపై పడుకుని నిద్రించాడు. సాయంత్రం దాకా వ్యక్తి లేవకపోవడాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై మల్లికార్జునరెడ్డి పోలీసు సిబ్బందితో కలసి పరిశీలించారు. అప్పటికే మృతి చెందినట్లు గుర్తించిన ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి బంధువులకు సమాచారం చేరవేశారు. వడదెబ్బకు తాళలేక మృతి చెంది ఉంటాడని స్థానికులు వాదనగా ఉంది. కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకుని ,శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు పోస్ట్ మార్టం మార్టం రిపోర్టు లో వస్తాయని ఎస్సై తెలిపారు.

ఇంటి పన్నులను నెలాఖరులోగా వందశాతం పూర్తి చేయాలి

– గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
– పంచాయతీ కార్యదర్శులకు డిఎల్పిఓ విజయ్ కుమార్ ఆదేశం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీలో ఇంటి పన్నులను నెలాఖరు లోగా వంద శాతం పూర్తి చేయాలని విజయ్ కుమార్ తెలియజేశారు. సోమవారం ఆయన తన ఛాంబర్ లో అనంతపురము రూరల్ ఈవో పిఆర్డి వెంకట నాయుడు, గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శులు హిదయతుల్లా, ప్రవీణ్ బాబు, శ్రీధర్ రావు, బాబా ఫక్రుద్దీన్, గ్రేడ్ పంచాయతీ కార్యదర్శులు పవన్ కుమార్, ప్రవీణ్ కుమార్ ల తో సమావేశం నిర్వహించారు. పంచాయతీ వెబ్సైట్లో గ్రామ పంచాయ తీలకు సంబంధించిన ఇంటి పన్నుల వివరాలు పన్నెతరాలు, గ్రామపంచాయతీ ప్రొఫైల్ కి సంబంధించిన అన్ని వివరాలు నమోదు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం డి ఎల్ పి ఓ మాట్లాడుతూ మండలంలో ఇంటి పన్నులు, పంచాయతీ సర్వేలు నెలాఖరులకల్లా వంద శాతం పూర్తి చేయాలని, వివరాల నమోదులో ఎటువంటి తప్పులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

కార్యదర్శులు సకాలంలో విధులకు హాజరై ఎవరి పనులు వారు నిర్వచించుకుని పంచాయతీలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవికాలంలో గ్రామపంచాయతీలో ఎక్కడ తాగునీటి సమస్య తో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఆయన తెలియజేశారు.

నాటు సారా ప్రాణానికి హానికరం

– నవోదయం.2 పై అవగాహన కార్యక్రమం

తనకల్లు, మేజర్ న్యూస్ : నాటు సారా సేవిస్తే ప్రాణానికి హానికర మని, నాటు సారాను ఎవరు సేవించ కూడదని తయారు చేయకూడదని, అమ్మకం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ గోవిందు నాయక్ తెలిపారు. సోమవారం మండలంలోని గేమ్ ఏ నాయక్ తండా నందు సర్పంచ్ సర్పంచ్ కాంతమ్మ అధ్యక్షతన నవోదయం.2 కార్యక్రమంపై అవగాహన కల్పించారు. నాటు సారా అరికట్టేందుకు.. నవ సమాజ నిర్మాణమే లక్ష్యంగా తమ వంతు కృషి చేయాలని గ్రామ పెద్దలను కోరారు. గ్రామాల్లో నాటుసారా అమ్మకం చేసిన, తయారు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. గ్రామస్తులు చేత

ఇక ఎప్పుడు సారాను తయారు చేయమని ప్రతిజ్ఞ చేయించారు. సందర్భంగా అని కళాజాత బృందం ద్వారాతో నాటు సారా వల్ల కలిగే అనర్థాలను బృందం సభ్యులు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ మారుతీరావు, ఎస్సై జిలాన్ భాష, ఉత్తన్న నాయక్, శంకర్ నాయక్, బాలాజీ నాయక్, రవీంద్ర నాయక్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో నిజా నిజాలు వెలికి తీయాలి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : చిన్న సంతకాలు రైతులకు, వ్యవసాయ కూలీలకు, పండ్ల తోటల విస్తరణకు, ఆర్థిక భరోసా కల్పించడానికి, తగు సాయం అందించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం లక్ష్యం నెరవేరేలా ప్రజా సొమ్ము దుర్వినియోగం అయిన వాటిని చిత్తశుద్ధితో సామాజిక తనిఖీ బృందం వెలికి తీయాలని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ పేర్కొ న్నారు. సోమవారం స్థానిక సచివాలయ ఆవరణలో గత ఆర్థిక సంవత్సరంలో మండల వ్యాప్తంగా చేపట్టిన ఉపాధి హామీ పథకం పనుల సామాజిక తనిఖీ నిమిత్తం గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ నిరుపేదలు, వ్యవసాయ కూలీలు, పండ్ల తోటల పెంపకం దారులకు ఆర్థిక భరోసా కల్పించడానికి, అలాగే వివిధ అభివృద్ధి పనులకు మండల వ్యాప్తంగా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కోట్లాది రూపాయల వ్యయం తో పనులు చేపట్టడం జరిగిందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు వాటి ప్రగతి, వాటిలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీయడానికి ప్రభుత్వం తలడు పార్టీ అయినా సామాజిక తనిఖీ బృందానికి అప్పగించడం జరిగిందని, అప్పగించిన బాధ్యత చిత్తశుద్ధితో నెరవేర్చాలని తెలిపారు. అలాగే వివిధ పనులకు సంబంధించి లబ్ధిదారుల కు చెల్లించిన బిల్లులు,

మాస్టర్ నమోదును పారదర్శకంగా ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా తనిఖీ చేయాలన్నారు, ఎటువంటి అవినీతి అక్రమాలు పై ఫిర్యాదుల అందిన వాటిని తునిసీతంగా పరిశీలించి వాటి లోని లోటుపాట్లపై సంబంధిత అధికా రులకు నివేదిక ఇవ్వాలన్నారు. గామ ప్రజలు సైతం ఉపాధి హామీ పథకంలో ఏదేని అవకతవకలు జరిగి నట్లు వారి దృష్టికి వచ్చిన సామాజిక తనిఖీ బృందానికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రాయుడు, సెక్రటరీ మంజుల, ఉపాధి హామీ సిబ్బంది, సామాజిక తనిఖీ బృందం పాల్గొన్నారు.

బీసీలపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి – బీసీ సంఘాల నాయకులు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామం అతిథి గృహంలో బిసి సంఘాల నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సోమవారం ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ టిడిపి బీసీలకు అత్యధిక రాజకీయ ప్రాధాన్యత ఇస్తు ఇటు రాజకీయంగా, అటు బీసీలను అందరిని ఎమ్మెల్యేలుగా మంత్రులుగా చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు టిడిపి పార్టీలో బీసీలకు పెద్దపీట వేస్తు బీసీలకు రక్షణ చట్టం చేస్తున్నారన్నారు. అయితే ఇటీవల వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, రామగిరి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై సుధాకర్ యాదవ్ ని ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాగడం మంచి పద్ధతి కాదని ఎస్సై కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలు ఓట్లతో మీరు గత ఐదు సంవత్సరాల కిందట గెలిచినపుడు బీసీలను, మా బీసీలు, మా బీసీలు అని చెప్పి భుజాన పెట్టుకుని, ఈరోజు బీసీలను చులకనగ మాట్లాడుతున్నార న్నారు. ఇది బీసీలు అందరూ కూడా సహించరని విషయం, ఇప్పటికైనా ఇలాంటి ఆరోపణలు మానుకోవాలన్నారు. విధి

నిర్వహణలో ఉన్న అధికారిని అక్కడ బందోబస్తు ఇబ్బంది అవుతుందని, పై అధికారులకు, ఈ విషయం తెలియజేస్తానని చెప్తానే, మీరు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే బీసీలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప, ఉపాధ్యక్షుడు ఉమాపతి యాదవ్, నాయకులు పల్లా కిరణ్ యాదవ్, భూమిగానీ రాజశేఖర్ యాదవ్, భాస్కర్ బాబు, దేరంగుల నారాయణ, చాకలి శివప్ప, వెంకటేష్ యాదవ్, కేసాని ఆదినారాయణ, బత్తిన చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యార్థం రెండు టెంటో ఫైటర్ కూలర్లు, విద్యుత్ పరికరాల వితరణ

పెన్నహోబిలం దేవస్థానానికి కెనరా బ్యాంక్ సౌజన్యంతో బహుకరణ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ దేవాల యం పెన్నహోబిలం దేవస్థానానికి వచ్చే భక్తు ల సౌకర్యార్థం ఉరవ కొండ కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో రూ.2లక్షల విలువైన రెండు టెంటో ఫైటర్ కూలర్స్, ఫ్లడ్ లైట్స్, వైరింగ్ పరికరాలను వితరణగా బహుకరించినట్లు దేవాలయ కార్యనిర్వాణాధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. సోమవారం సంబంధించిన వివరాలను దేవాలయ కార్యనిర్వాహణ అధికారి విలేకరులకు వెల్లడించారు. ఉరవకొండ కెనరా బ్యాంక్ బ్రాంచ్ సామాజిక బాధ్యతలో భాగంగా వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తుల సౌకర్యార్థం 150 లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు టెంటో ఫైటర్ కూలర్లను అందించినట్లు తెలిపారు. వీటితోపాటు ఫ్లెడ్ లైట్స్, విద్యుత్ సామాగ్రి వితరణగా ఇచ్చినట్లు తెలిపారు. కెనరా బ్యాంక్ మేనేజర్ జి. వి కిషోర్, సిబ్బంది బి రంగనాథ్, విజయ్ కూలర్, తదితర సామాగ్రిని దేవాలయ కార్యనిర్వాణాధికారి సాకే రమేష్ బాబుకు అందజేశారు. అంతకమునుపు కెనరా బ్యాంక్ మేనేజర్ జి వి కిషోర్, సిబ్బంది బి రంగనాథ్, విజయ్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు మయూరం బాలాజీ చార్యులు వారి పేరు మీద ప్రత్యేక పూజలు జరిపి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి కెనరా బ్యాంక్ యాజమాన్యానికి భక్తుల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది దీపక్ తదితరులు పాల్గొన్నారు.

జరుట్ల రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి విరాళం సేకరణ

వజ్రకరూర్, మేజర్ న్యూస్ : మండలంలోని జరుట్ల రాంపురం శ్రీ శ్రీ శ్రీ జరుట్ల రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి పలువురు భక్తులు రూ.లక్ష విరాళాలు ప్రకటించినట్లు శ్రీ జరుట్ల రామలింగేశ్వర దేవాలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తెలిపారు. సోమవారం రామలింగేశ్వర దేవాలయంలో స్థానిక గ్రామ పెద్దలు, కొట్టాల, వివిధ గ్రామాల భక్తులు ఆలయ అభివృద్ధిపై సమీక్షించారు. ఆలయ అభివృద్ధికి ప్రకటించిన విరాళాలను దాతలు 2025 ఏప్రిల్ 10 వ తేదీలోపు అభివృద్ధి కమిటీకి సమర్పించాలని తీర్మానించారు. భక్తులు ప్రకటించిన విరాళాలు సాగర్ ఎంటర్ప్రైజెస్ యజమాని రామకృష్ణ, దేవాలయ కార్యనిర్వహణాధికారి సంయుక్త ఖాతాకు జమ చేయాలని తెలిపారు. వీరిద్దరి చెక్ పవర్ తో దేవాలయ అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు శ్రీ జరుట్ల రామలింగేశ్వర అభివృద్ధి కమిటీ తమ వంతు నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాణాధికారి అంగదాల కృష్ణయ్య, భక్తులు పాల్గొన్నారు.

వైసీపీ నేత గుడ్డంపల్లి వేణురెడ్డి పై డీఎస్పీకి ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు

హిందూపురం మేజర్ న్యూస్: ఇటీవల రూరల్ మండల పరిధిలోని జంగాలపల్లి లో వైసిపి కార్యకర్తలపై టిడిపి వర్గీయులు దాడి చేసిన ఘటన సందర్భంగా వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక భర్త, వైసీపీ నేత గుడ్డంపల్లి వేణురెడ్డి మీడియాతో మాట్లాడుతూ దాడులు ఆపకపోతే చెయ్యికి చెయ్యి.. కాలు కు కాలు.. తలకు తల మాదిరిగా ప్రతీకారం తప్పదని.. రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని, చట్ట ప్రకారం పోలీసుల కేసు నమోదు చేయాలని కోరుతూ హిందూపురం డి.ఎస్.పి మహేష్ కు మున్సిపల్ చైర్మన్ డి.ఈ. రమేష్ ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం నాయకులు లిఖిత పూర్వక ఫిర్యాదుచేశారు.

ఉపాధి హామీ పనుల్లో

పురోగతి చూపించాలి

10వ తరగతి, ఓపెన్ స్కూల్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి..

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఉపాధి హామీ పనుల్లో ఎప్పటికప్పుడు పురోగతి చూపించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉపాధి హామీ పథకంపై డ్వామా పీడీ, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీఎం, క్షేత్రస్థాయి హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. సిసి రోడ్లు, బిటి రోడ్లు, సిసి డ్రైన్స్ కు సంబంధించి పురోగతి తక్కువగా ఉందని, వారంలోపు అన్ని గ్రౌండ్ చేయాలని, నెలాఖరులోపు పనులు పూర్తి చేయాలన్నారు. పశువుల షెడ్లలో పురోగతి తీసుకురావాలన్నారు. ఖాళీగా ఉన్నచోట ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలన్నారు. వందరోజుల పనులు పూర్తి చేసుకున్న వారికి సంబంధించి వారానికి 20,000 చొప్పున పెండింగ్ పూర్తి చేసి కేటాయించిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. వంద రోజుల దగ్గర ఉన్న వారికి పనులు కల్పించి వంద రోజుల పనిదినాలు పూర్తయ్యేలా చూడాలన్నారు. వ్యక్తిగత సోక్ పిట్ల పెండింగ్ వారం రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. అమృత్, మినీ అమృత సరోవర్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, రూట్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పెండింగ్ గ్రౌండ్ చేయాలన్నారు. వేసవికాలం నేపథ్యంలో ఉపాధి కూలీలకు పనివేళలు ఉదయం 6 నుంచి 11 వరకు ఉండేలా చూసుకోవాలని, కూలీలకు తాగునీరు అందించాలని, షేడ్ ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని పంచాయతీలలో మంజూరైన ఫారం ఫాండ్ పనులు గ్రౌండ్ చేసుకోవాలని, పూర్తయిన పల్లె పండుగ పనులను వెంటనే ప్రజాప్రతినిధులచేత ప్రారంభించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పీడీ సలీం భాషా, పంచాయతీరాజ్ ఎస్ఈ జహీర్ అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఫామ్స్, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, 10వ తరగతి పరీక్షలపై సమీక్ష..

అనంతరం మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎన్నికల ఫామ్స్, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, 10వ తరగతి, ఓపెన్ స్కూల్ పరీక్షలు, తదితర అంశాలపై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్ లు, హౌసింగ్ అధికారులు, డిఈఓ, ఎంఈఓలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ఫామ్స్ కి సంబంధించి ఫామ్ 6, 7, 8 దరఖాస్తులు మొత్తం 5,134 పెండింగ్ ఉన్నాయని, వాటిని వెంటనే డిస్పోజల్ చేయించాలన్నారు. ఎలాంటి హడావిడి లేకుండా ప్రాపర్ ప్రొసీజర్స్ ప్రకారం నోటీసులు అందించి సకాలంలో ఫామ్ లను పరిష్కరించాలన్నారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలకు సంబంధించి పి4 సర్వే 327 పెండింగ్ ఉందని, ఒక రోజులోగా పూర్తి చేయాలన్నారు. ఎంప్లాయిస్ మిస్సింగ్, హౌస్ ఇమేజెస్ జియో కోఆర్డినేట్స్, నాన్ రెసిడెన్స్ ఆఫ్ ఏపీ, డెత్ మార్క్ సిటిజన్స్, మిస్సింగ్ సిటిజన్స్ ఇన్ హౌస్ హోల్డ్, లెదర్ ఆటిజన్స్ సర్వే, ఏపీ సేవా సర్వీసెస్ చార్జెస్ పెండింగ్, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి డ్రైవ్ మోడ్లో పెండింగ్ ని పూర్తి చేయాలని ఆదేశించారు.

జిల్లాలో 10వ తరగతి, ఓపెన్ స్కూల్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలకు సంబంధించి డిఆర్ఓ పూర్తి బాధ్యత తీసుకోవాలని, కంట్రోల్ రూమ్ నుంచి మానిటర్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎంఈఓలు పదో తరగతి పరీక్షలను మానిటర్ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్లలో ప్రశ్నాపత్రాలు విత్డ్రా, డిపాజిట్ చేసేటప్పుడు ఎంఈఓలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతిరోజు ఎంఈఓ ఒక పరీక్ష కేంద్రాన్ని, తహసీల్దార్ ఒక పరీక్ష కేంద్రాన్ని, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలు రోజుకు ఒక సెంటర్ ని తనిఖీ చేయాలన్నారు. అలాగే డిఆర్ఓ, డిఈఓ, ఓపెన్ స్కూల్ అధికారి ప్రతిరోజు ఒక స్కూల్ ని తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎలాంటి సమస్యలు లేకుండా పరీక్షలు నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మాలోల, డిపిఓ నాగరాజునాయుడు, హౌసింగ్ పిడి శైలజ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ జిల్లా కోఆర్డినేటర్ ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణానికి రూ .1,10,116 లు విరాళాన్ని అందజేసిన

బొమ్మినేని నాగరాజు, డీలర్ బొమ్మినేని రామలింగ

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి కూడేరు మండల కేంద్రానికి చెందిన బొమ్మినేని నాగరాజు దంపతులు సోమవారం ఉదయం 6 గంటలకు సూర్యోదయాన శ్రీ సంగమేశ్వర స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథోత్సవానికి బొమ్మినేని నాగరాజు 1,10116 రూ ల అక్షరాల లక్ష పదివేల నూట పదిహారు రూపాయల విరాళాన్ని ఆలయ సన్నిధిలో అర్చకులకు అందజేశారు. సందర్భంగా ఆలయ అర్చకులు మహేష్ స్వామి విరాళాన్ని అందజేసిన దాత బొమ్మ నేని నాగరాజు కు వారి దంపతులకు శాలువా కప్పి అభినందించారు. అదేవిధంగా కడదరగుంట గుడపూటి సంజప్ప (మాజీ ఏ డి సి సి ప్రెసిడెంట్) కుమారుడు గడిపూడి సురేష్ రథ నిర్మాణం కోసం 25116 రూపాయలను ఆలయ అర్చకులు అందజేశారు. అలాగే కాల్వపల్లి పెద్దన్న 5116 రులు, మద్దినేని బాబు తండ్రి వెంకటప్ప 50116 రూ లు, దబ్బర రాజు (కొత్తపల్లి గ్రామం గార్లదిన్నె మండలం) 10,000 వేల రూలు, అలాగే కూడేరు ఎస్సీ కాలనీవాసులు 50116 రూలు, ను నూతన రథ నిర్మాణానికి విరాళాన్ని అందించారు. అదేవిధంగా కూడేరు గ్రామానికి చెందిన గొర్లగడ్డ తండ్రి పకీరప్ప 5116 రూలు అందించారు. మదిగుబ్బ నారాయణప్ప 50516 రూపాయలను గొల్లపల్లి పెద్ద ఓబులేసు 5116 రూపాయలను శ్రీ సంగమేశ్వర వ్రత నిర్మాణం కోసం విరాళాలను భక్తాదులు విరి విరుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమ్మర ఓబులప్ప, బట్టల దుకాణదారులు ఎస్.సుధాకర్ నాయుడు, అంకే రమేష్, మల్లికార్జున నాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఏప్రిల్ నెలలో జరుగు శ్రీ సంగమేశ్వర బ్రహ్మోత్సవాలకు సమయం తక్కువ ఉన్నందున విరాళాలు అందజేయు దాతలు ఈనెల ఆఖరిలోగా రథ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించవలసిందిగా మనవి ఈ కార్యక్రమంలో రథం నిర్వాహకులు గ్రామ పెద్దలు విరాళాలు ఇచ్చిన దాతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాబోయే మూడు నెలలకు సంబంధించిన ప్రణాళికను తయారు చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం హార్టికల్చర్ కాంక్లేవ్ లో చేసుకున్న ఎంవోయులకు సంబంధించి రాబోయే మూడు నెలల్లో చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. సోమవారం రాత్రి అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అనంతపురం హార్టికల్చర్ కాంక్లేవ్ లో వివిధ కంపెనీ ప్రతినిధులతో చేసుకున్న ఎంవోయులకు సంబంధించి హార్టికల్చర్ అధికారులు, ఆయా కంపెనీ ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం హార్టికల్చర్ కాంక్లేవ్ లో వివిధ కంపెనీ ప్రతినిధులతో 7 ఎంవోయులు (మెమెరాండమ్ ఆఫ్ అండర్ స్టాండింగ్) చేసుకోవడం జరగగా, వాటికి సంబంధించి ఆయా కంపెనీ ప్రతినిధులు వారం రోజుల్లోగా రాబోయే మూడు నెలలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను అందజేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు, ఉద్యాన శాఖ టెక్నికల్ అధికారి పల్లవి, తదితరులు పాల్గొన్నారు.